JEE ADV. - 2022
ఓపెన్ కేటగిరీలో 10లోపు నారాయణ టాప్ ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీలో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!
1 2 4 8 10
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

JEE ADV. - 2022
జెఈఈ అడ్వాన్స్‌డ్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలలో
10లోపు 5 ర్యాంకులతో,
100లోపు 23 ర్యాంకులతో,
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 223, పేజీలు : 10+4 వెల : 6.50



# JEE ADV. 2022 ఆల్ కేటగిరీ 100 లోపు ర్యాంకులు

| Rank | Name | HT No. |
|---|---|---|
| 1 | SHISHIR R.K | 1033118 |
| 1 | V SAI SIDDHARTHA | 6092069 |
| 1 | OJAS MAHESHWARI | 1072025 |
| 2 | LAKSHMI SAI LOHITH REDDY P | 6077384 |
| 2 | GNANA MAHESH.VETCHA | 5044295 |
| 2 | B.GIRISH | 6086033 |
| 4 | V SAI SIDDHARTHA | 6092069 |
| 4 | AKSHATH REDDY A | 6081157 |
| 4 | VISHAL NAIKMALOTH M | 6090048 |
| 5 | U.ASHISH RANA | 6137244 |
| 5 | P. MANI RAJ | 6076234 |
| 6 | B HAREN SATHVIK | 1036088 |
| 7 | K SAI ADITYA | 6085407 |
| 7 | DHYEYA VAKKALAGADDA | 6036010 |
| 8 | DHEERAJ K | 6091299 |
| 8 | SNEHITH REDDY PODDUTURI | 6078017 |
| 10 | GNANA MAHESH.VETCHA | 5044295 |
| 10 | G V KRISHNA SAI SURESH | 6036358 |
| 11 | DEEVYANSHU MALU | 5021237 |
| 11 | MITHILA BANOTH | 6086034 |
| 12 | NANDAN MANJUNATH I | 6082339 |
| 12 | CH.PAVAN KUMAR | 6025173 |
| 14 | T SHREYAS REDDY | 6082309 |
| 15 | SRI RAM S | 6089476 |
| 17 | ARIHANT VASHISTA | 1072753 |
| 17 | M.SAI NIKHIL | 6094074 |
| 19 | CH.VARUN | 6122136 |
| 21 | HARSH KUMAR | 2021562 |
| 21 | MADHAV VUTKOORI | 6084363 |
| 21 | A.AMRESHWAR | 6078003 |
| 22 | SOURABH SUNIL ARGE | 6097126 |
| 26 | OJAS MAHESHWARI | 1072025 |
| 26 | M. LOKESH | 6130160 |
| 28 | ARPIT ANIL AGRAWAL | 2043425 |
| 33 | VENKATA SAI MUKHESH M | 6092383 |
| 33 | KRISH JOHNSON | 1034190 |
| 38 | KRISHNA TEJA SANDEEP V | 6092038 |
| 38 | J.UDAY KARTHIK | 6089421 |
| 40 | B HAREN SATHVIK | 1036088 |
| 40 | SAI BHANU TEJABADUGU B | 6025222 |
| 40 | MOURYA | 7006004 |
| 43 | SAI ADITYAK K | 6085407 |
| 43 | PANKAJ NATHV V | 6086059 |
| 43 | SAI DISHANTH BANOTH | 6076241 |
| 44 | AKSHATH REDDY A | 6081157 |
| 44 | VENKATESH AKULA | 6079382 |
| 44 | JATIN CHOWHAN | 6076254 |
| 45 | M PRAVEEN | 6079460 |
| 49 | TAPATYESH PANCHAJANYA J | 6034217 |
| 54 | BLOOMY KATTUPALLI | 6036381 |
| 58 | KANISHK SHARMA | 4033132 |
| 59 | SAMBHAV JAIN | 2044235 |
| 59 | ANUDEEP GANNOJU | 6076325 |
| 60 | JWALA LIKHITHA REDDY M | 6039160 |
| 61 | VARSHITH.A | 6025095 |
| 61 | S.RISHITHA | 6100189 |
| 62 | CHAITANYA SAI TEJA GANIPA | 5051069 |
| 66 | R.SREEVASTHAV | 6130035 |
| 67 | ABRAR SYED | 6092214 |
| 69 | DILEEP KUMAR SIRIPURAM | 6098128 |
| 69 | ANGATI JOHN BANYAN | 6037436 |
| 74 | HARSHAL SINGH SINDAL | 1072486 |
| 76 | BANOTH RAKESH | 6115105 |
| 77 | ANIKETH CHATTOPADYAY | 6087454 |
| 77 | B.SHIVANI | 6090039 |
| 79 | V MAHESH KUMAR | 1027329 |
| 79 | NAGA SASIBHUSHAN Y | 6023042 |
| 81 | ARNAV JAIN | 1074360 |
| 81 | SAI SPOORTHI MUNNANGI | 6037427 |
| 82 | T S S BRUHADEESWAR REDDY | 6079224 |
| 82 | M BHAVESH CHOWDARY | 6033122 |
| 84 | YASWATH SAI.VALETI | 5050028 |
| 84 | C V PAVANEESWAR REDDY | 6079040 |
| 86 | P.SAI KAMAL | 6076339 |
| 86 | SARAT VAMSI D | 5048305 |
| 86 | AMRUTH RAJ MEDIKONDA | 6033300 |
| 87 | PRIYANKA.AMITI | 5047095 |
| 88 | A.SRIKAR | 6079101 |
| 91 | TOUSIF AHAMADP P | 6025153 |
| 94 | PRAVEEN KUMAR REDDY P | 6037005 |
| 96 | SAI SRINIVAS SRIKANTAM | 6038342 |
| 97 | JEEVAN.M | 6023020 |
| 97 | VISLAVATH. VIJAYENDRA | 6093355 |
| 98 | VISWA SAI HAVISH R | 6036266 |
| 99 | D V V JAYANTH KUMAR REDDY | 6076284 |
| 100 | ARAVIND GAVINIKADI | 6090094 |

*many more...*

BELOW 10 ALL CAT. **18**

BELOW 100 ALL CAT. **92**

BELOW 1000 ALL CAT. **612**

INDIA'S BIGGEST TALENT HUNT EXAM

NSAT
NARAYANA SCHOLASTIC APTITUDE TEST
• APPEAR • ASSESS • ACHIEVE
for classes I to XII students

N-SAT OFFLINE EXAM: 12 & 20 NOV 2022

N-SAT ONLINE EXAM: OCT 2022 26 27 28 29 30; NOV 2022 2 3 4 5 6

*WIN A TRIP TO NASA *5 STUDENTS WILL WIN A TRIP TO NASA

JEE-MAIN & ADV.
REPEATER / LONGTERM
NEW BATCH
CLASSES COMMENCE
ON 15-9-2022

SCAN QR CODE FOR TOPPERS TESTIMONIALS

UPTO 100% SCHOLARSHIP*

NO EXAMINATION FEE

SCHOLARSHIP* WORTH OF CRORES

BOARDS BOOSTER CAPSULE (CONCEPTS, DEFINITIONS & FORMULAE) for CLASSES VII - XII

OLYMPIAD CAPSULE for CLASSES VII - IX

NTSE CAPSULE for CLASS X

SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com

drusya

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

BJP బిజెపి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 223, పేజీలు : 10+4 వెల : 6.50





వార్త

వాదనలో మహాబలమైన
సాధనం మౌనం.
-డబ్ల్యు ఎమర్సన్

# నియంత కిమ్ మరోసారి 'అణు'సవాల్!

ప్రపంచదేశాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ఆధునిక నియంతగా ప్రాచుర్యం పొందుతున్న ఉత్తర కొరియా అధినేత కిమ్‌జాంగ్‌ఉన్ ఎట్టకేలకు అణ్వా యుధాలపై తన వైఖరిని ప్రకటించేసారు. అమెరికాతో తమకు యుద్ధభయాలున్నాయని, ఏక్షణంలో అయినా తమపై దాడిచేసి ఆక్రమించుకునే ప్రమాదం లేకపోలేదని అందువల్లనే యుద్ధం అంటూ వస్తే అణ్వాయుధాలను ప్రయోగించేందుకు అందుకు పార్లమెంటు ఆమోదం కూడా అవసరం లేకుండా తమ దేశ రక్షణకోసం అణ్వా యుధాలను ప్రయోగించేవిధంగా పార్లమెంటులో ఆమోదింపచేసుకున్నారంటే కిమ్ భవిష్యత్తులో తమ దేశ పరిరక్షణ పేరిట తనకు శత్రుదేశాలుగా భావిస్తున్న వాటిపై వీటిప్రయోగం చేసినా ఆశ్చర్యపోనవసరంలేదు. పైగా అమెరికా లాంటి శక్తివంతమైన దేశాన్ని ఎదుర్కో నాలంటే అణ్వాయుధాలు తప్పనిసరి అని బహిరం గంగానే ప్రకటించారు. ఓవక్క పొరుగుననే ఉన్న దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న ఈ నియంత అధ్యక్షుడు చివరకు అమెరికాకు సైతం హెచ్చరికలు జారీచేసి అణ్వాయుధ సంపత్తిని పెంచుకోవడం ప్రారంభించారు. దేశంలో ఆర్థికవ్యవస్థ నిర్వీర్యం అవుతోంది. నిత్యావసరాలకోసం ప్రజలు సతమతం అవుతున్నారు. అయినా కూడా కిమ్ తన మొండిపట్టును వీడటంలేదు. అణ్వాయుధాలను ఎప్పటి కప్పుడు బలోపేతం చేస్తున్నాడు. ఖండాంతర క్షిపణులు సైతం ప్రయోగించేందుకు వెనుకాడబోమని అమెరికాను దృష్టిలో ఉంచుకునే ఆయన హెచ్చరికలు చేస్తున్నారు. ఓవక్క ఇటు రష్యా, అటు చైనాలతో దోస్తీని కొనసాగి స్తున్న కిమ్ ఉక్రెయిన్‌పై దండయాత్రలో కూడా రష్యాకే మద్దతిచ్చి అమెరికా, ఇతర నాటోదేశాలకు కంట్లో నలు సుగా మారారు. కిమ్ దుందుడుకు చర్యలను కట్టబెట్టేం దుకు అణ్వాయుధ వ్యాప్తిని కట్టడిచేసేందుకు అమెరికా చర్చలకు సైతం ముందుకువచ్చింది. దక్షిణకొరియాలో అమెరికా రాయబారిగా పనిచేసిన సుంగ్‌కిమ్‌ను దూతగా నియమించింది. అమెరికా తరపురాయబారిగా ఆయన్నే ప్రకటించింది. ఈ చర్చలు ప్రారంభం కావడానికి ముందే కిమ్ మరికొన్ని క్షిపణులను ప్రయోగించారు. వీటన్నింటినీ దక్షిణకొరియా సముద్రజలాలే లక్ష్యంగా చేసుకుని ప్రయో గించారు. అందుకు కారణం కూడా లేకపోలేదు. దక్షిణ కొరియా సముద్రజలాల్లోనే అమెరికా మిలిటరీ స్థావరాలు న్నాయి. సైన్యంతోపాటు అత్యాధునిక ఆయుధ సంపత్తిని అక్కడ మొహరింపచేసిన సంగతి తెలిసిందే. గతంలో ట్రంప్‌తో జరిగిన రెండు విడతల చర్చల్లోకూడా ఈ స్థావరాలను మొత్తం ఖాళీచేయాలని కిమ్ షరతు విధిం చారు. రెండు విడతలుగా జరిగిన ట్రంప్ కిమ్ చర్చల్లో అణ్వాయుధ తయారీని నిలిపివేయాలన్న ప్రధాన షరతులు ఉన్నాయి. అలాగే ఉత్తరకొరియాపై ఆంక్షలు ఉపసంహరించేందుకు అణ్వాయుధ తయారీయే కీలకమని కూడా అప్పట్లో ట్రంప్ ప్రకటించారు. దక్షిణకొరియా మధ్యవర్తిగా ఆదేశాధినేత మూన్‌జాయ్ ఇన్ దౌత్యంతోనే ఆనాడు రెండువిడతలుగా చర్చలుజరిపారు. అణ్వాయుధ వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతోనే ఈచర్చలు జరిగినా కిమ్ విధించిన షరతులకు అటు అమెరికా అంగీకరించకపోవ డం, ఆమెరికా విధించిన ఆంక్షలకు కిమ్ దిగిరాకపోవడం వంటివాటితో దాదాపుగా యధాతథ స్థితికి రెండుదేశాలు వచ్చాయి. దాదాపుగా ఉత్తరకొరియాను ప్రపంచ వాణిజ్య దేశాల నుంచి ఏకాకిని చేసేవిధంగా అమెరికా ఆంక్షలు ప్రకటించింది. అంతేకాకుండా పొరుగుననే ఉన్న దక్షిణ కొరియాతో ఉన్న స్నేహబంధాన్ని తనకు అనువుగా మార్చుకుని తీరం వెంబడి సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలు, నౌకా స్థావరాలను ఏర్పాటు చేసింది. తరచూ దక్షిణకొరియాతో కలిసి చేసే మిలిటరీ కవాతులు కూడా కిమ్‌జాంగ్‌కు ఆగ్రహం రప్పించాయనే ఇప్పటికీ చెపు తుంటారు. ట్రంప్, కిమ్‌లమధ్య జరిగిన చర్చల్లో తీవ్ర ప్రతిష్టంభన నెలకొని తిరిగి ఎవరి దారి వారు చూసు కోవడంతో ఇపుడు యధావిధిగా కిమ్ మళ్లీ తన అణ్వాయుధ సంపత్తిని పెంచుకోవడంపై దృష్టిసారిం చారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏకంగా పార్లమెంటులోనే బిల్లును ఆమోదింప చేసుకుని ఏక్షణంలో యుద్ధం వచ్చినా ఎంత పెద్ద దేశం అయినా సరే జవాబిస్తా మంటూ కిమ్ హెచ్చరికలు చేస్తున్నారు. యుద్ధం అంటూ వచ్చిందంటే వెనువెంటనే అణ్వాయుధాలు ప్రయోగిస్తామని, అందుకు అనుగుణంగా ఎలాంటి పార్లమెంటు అనుమతులు అవసరం లేకుండానే ప్రయోగించేందుకు వీలుగా బిల్లును ఆమోదింపచేసుకున్న కిమ్ వైఖరిని చూస్తుంటే ఇరుగుపొరుగుదేశాలే కాదు తాను కన్నేసిన ఏదేశం పైన అయినా సరే యుద్ధం సాకుతో అణ్వాయుధ ప్రయోగాలు చేస్తాడన్న ఆందోళ నలు పెరుగుతున్నాయి. బిల్లును ఆమోదింపచేసుకున్న సంతోషంలో కిమ్ అమెరికాపై తన ఆందోళనను కూడా వ్యక్తంచేసారు. తమ దేశాన్ని ఆక్రమించుకోడానికి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ఆధ్వర్యంలో అమెరికా దాడులుచేసే ప్రమాదం పొంచి ఉందని ఎంతోశక్తివంతమైన అమెరికా వంటి అగ్రరాజ్యాలను ఎదుర్కోనాలంటే అణ్వాయుధ అమ్ములపొదిని సుసంపన్నం చేసుకోవడం ఒక్కటే తక్షణ కర్తవ్యమని చెపుతూ అందుకు అనుగుణంగానే తాము అణ్వాయుధాలను రూపొందించుకుంటున్నట్లు వెల్లడిం చారు. పైగా తాము ఈ అణుసముపార్జనకు ఒకవిధంగా అమెరికాయే ప్రోత్సహిస్తోందంటూ ఎదురు దాడికి దిగారు. మొత్తంగా చూస్తే ఈరెండుదేశాల మధ్య ఉన్న వైరం ప్రపంచదేశాలకు ముప్పుగా మారబోతోంది. అణు సంపత్తిని పెంచుకుంటూపోతుండటం ఎందుకోసం అటు విచ్ఛిన్నం కోసమా, లేక వాణిజ్యం కోసమా అన్నది ఈ రెండుదేశాలే స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతోకొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### కాంగ్రెస్ జోడో యాత్ర

ఎట్టకేలకు కాంగ్రెస్‌పార్టీఒక మంచి నిర్ణయంతీసుకుని, రాహుల్ ఆధ్వర్యంలో భారతదేశ యాత్ర చేపట్టింది. ఇంతవరకూ అధి నేత రాహుల్ గాంధీ దశాబ్దమున్నర కాలంగా అప్పుడప్పుడూ మెరుపు యాత్రలు, విహార యాత్రలు చేయడం తప్పించి సీరియస్‌గా ప్రజలతో నడిచింది లేదు. ఇప్పుడు కన్యాకుమారి నుండికాశ్మీర్‌దాకా 12రాష్ట్రాలు, రెండుకేంద్రపాలిత ప్రాంతా ల్ని స్పృశిస్తూ ఐదునెలలపాటు, 3500కిలోమీటర్లు పాద యాత్రకు బయలుదేరడం అభినందనీయం. తద్వారా ప్రజల సమస్యలేమిటో ప్రత్యక్షంగాచూడడం అన్న ప్రాథమిక బాధ్యత నెరవేరుతుంది. వాటిపై ఒకరాజకీయ పార్టీగా ఎలా స్పందిం చాలి. తాము చూపించే పరిష్కారం మార్గాలేమిటి అన్న వాటిపై ఆ పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంది. ప్రజలు పూర్తి విశ్వాసం కనపర్చినావాటిని ఓట్‌పవర్‌గా మార్చుకోవడం, అలా మార్చు కోగల పటిష్టమైన పార్టీనిర్మాణం చేసుకోవడం ఇంకో రాజకీయ గమ్యంఆపార్టీకి. ఏదైనాప్రజలకుచేరువకావడంప్రాథమిక అంశం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### రద్దీ కూడలిలో బస్‌షెల్టర్స్ ఎక్కడ?

నాలుగు రోడ్లు కలిసే రద్దీ కూడలి అయిన బండ్లగూడ జాగిర్ చౌరస్తాలో ఇటీవలనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను ట్రాఫిక్ పోలీస్ వారు నియంత్రిస్తున్నారు. దీనితో ప్రమాదాలు నివారించడం సంతోషించదగిన విషయం. అదే కూడలిలో రోడ్‌కిరువైపుల ఉన్న బస్‌షెల్టర్లు తీసివేసి చాలా రోజులు అవు తున్నా ఇంతవరకు బస్‌షెల్టర్లు నిర్మించలేదు. ప్రయాణికులు ఎండలో వానలో చలిలో నానా అవస్థలు పడి బస్ కొరకు నిరీక్షించుతున్నారు. లంగర్‌హౌజ్ నుండికాశీ మందిర్ వరకు బస్‌షెల్టర్లు లేకపోవడం గమనించదగిన విషయం. దీనికి వచ్చి పోయే అధికారులు చూసినా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్ షెల్టర్లు వెంటనే నిర్మించి ప్రయాణికులకు సౌకర్యం కలిగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

-పూసాల సత్యనారాయణ, వెస్ట్‌ఎండ్ కాలనీ

### పోలీసు శాఖ సిగ్గుపడాలి

అమరావతి రైతుల పాదయాత్రకు రాష్ట్ర పోలీసులు అనుమతి నిరాకరించడం సబబుకాదు. ఇది ప్రజల ప్రజాస్వామిక హక్కు ను కాలరాయడమే. ఒకపాదయాత్రను పర్యవేక్షించలేని పోలీ సులురాష్ట్రంలో శాంతిభద్రతలను ఎలాకాపాడుతారు. ఇందుకు నిజంగా పోలీసులు సిగ్గుపడాలి. రాష్ట్ర గవర్నర్‌గారు వెంటనే జోక్యం చేసుకుని ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అతిథి అధ్యాపకుల గోడుపట్టదా?

విద్యాసంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా అతిథి అధ్యాపకుల వెతలుతీరడం లేదు. రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయా లని గెస్ట్ లెక్చరర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రెగ్యులరైజ్ మాట దేవుడెరుగు. ఉన్నఉద్యోగాలను కూడా రెన్యూవల్ చేయక పోవడంతో మనోవేదనకు గరవుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోకాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, గెస్ట్‌లెక్చరర్‌వంటి పోస్టు లు ఉండవని, వారందరిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీప్రత్యేక రాష్ట్రం వచ్చి ఎనిమిదేళ్లయినా కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీకే అతీగతీ లేకపోతే ఎలా అని గెస్ట్ లెచ్చరర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిజి.పిహెచ్‌డి విద్యార్హతలు ఉన్నా తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తారనే ఆశతో అరకొర వేతనాలు ఇస్తున్నా గెస్ట్‌లెక్చరర్లు ప్రభుత్వ జూని యర్, డిగ్రీ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరత ఉండడంతో గెస్ట్ లెక్చరర్లు వారు లేని లోటును భర్తీ చేస్తున్నారు.

-కామిడిరెడ్డి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### హేతుబద్ధత లేని తీర్పు

అమరావతి రాజధాని ఉద్యమానికి రాష్ట్రపాలకులు అడుగడు గునా ప్రజాస్వామ్య విరుద్ధంగా ఆటంకాలు కల్పిస్తున్నారు. రైతుల పాదయాత్రకు రాష్ట్ర హైకోర్టు అనుమతి ఇచ్చినా అది 600 మందికి పరిమితం చేయడంలో హేతుబద్ధత లేదు. భూ ములు ఇచ్చిన రైతులు దాదాపు ముప్పైవేలమంది అయితే పాద యాత్రకు అరువందల మందికే పరిమితం చేయడం విచిత్రంగా ఉంది. గతంలో ప్రతిపక్షనేతగా జగన్‌మోహన్ రెడ్డిగారు చేసిన పాదయాత్రకు లేనిపరిమితులు, నిబంధనలు, రైతుల పాద యాత్రకు విధించడం ద్వంద్వ ప్రమాణాలకు అద్దంపడుతున్న ది. ఈవిపరీత పోకడలు ప్రజాస్వామ్యానికి కళంకంఅని చెప్పాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గత ప్రభుత్వంపై నిందలు పలాయన వాదమే?

రాష్ట్రంలో వివిధ నదులపై నిర్మించిన సాగునీటి జలాశయాల గేట్లు మరమ్మతులకు నోచుకోక వరదనీటి ఒత్తిడికి కొట్టుకుపో తుంటే, గత ప్రభుత్వంలోనూ మరమ్మతులు చేయించలేదని జలవనరులశాఖమంత్రి చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. పలాయనవాదం. గత ప్రభుత్వంలో నిపుణుల సలహాలను, సూ చనలను అమలు చేసి నష్టనివారణ చర్యలు బాధ్యతాయుతంగా నిర్వర్తించారు. చేతగాని, బాధ్యతలేని, బుకాయింపు మాటలతో ప్రజల్లో చులకనవటం తప్ప ఒనగూడే ప్రయోజనం శూన్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆదివాసుల పోడు గోస తీరేదెన్నడు?

**దశాబ్దాలుగా పోడు భూములను నమ్ముకుని బతుకీడుస్తున్న ఆదివాసీలను తల్లిగర్భం నుండి పేగును వేరుచేసినట్లుగా తమ భూములను అప్పనంగా గుంజుకుంటుంటే వారు బతకడం ఎలా? పోలీసులు, అధికారులు ఆదివాసీల గుడిసెలను ధ్వంసం చేయడం, సాగుభూముల్లో ట్రెంచ్ ఏర్పాటు చేయడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కుల చట్టం ప్రకారం న్యాయం జరగకపోతే భవిష్యత్‌లో కుమరంభీమ్, ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తితో జల్ జంగల్ జమీన్ నినాదంతో మరో పోరాటానికి ఆదివాసీలు సన్నద్ధం కాకముందే పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలి.**

**గుమ్మడి గాంధీ**

ఆదివాసులకి అడవికి అన్యోన్య బంధం ఉంది. వారికి అడవే ఒక గృహసీమ. వనవాసులకు పుట్టిల్లయిన అడవిలో సకల ప్రాణుల మధ్య అడవి తల్లి వెచ్చని ఒడిలో తన జీవిత గమనాన్ని సాగిస్తున్నారు. ఒకరి హక్కులను ఒకరు గౌరవిం చుకుంటూ, తమ అడవి నివాసాలలో వారసత్వ హక్కుదారులుగా జీవిస్తున్నారు. చేప జీవనానికి నీరు ఎలాగో ఆదివాసులకు అడవి అలాంటిది. పచ్చని ప్రకృతి గురించి, ఆకాశంలో ఎగిరే పక్షి విహారం దాకా, భల్లూకం, పెద్దపులి లాంటి క్రూర మృగాల అడుగులు సవ్వ డిని బట్టి పాద సాముద్రిక చరితను ఆదివాసీలు మాత్రమే గుర్తిం చగలరు. వివిధ జాతుల జంతువులను, పక్షులను, వన మూలికల గల మొక్కలను, సూక్ష్మ కీటక జాతుల పేర్లురాయలేకపోయినా మౌఖికంగా చెప్పగలడు. ఆకు పసరుతో, వన మూలికలతో అద్భు తమైన వైద్యాన్నిఅందిస్తూ అపరధన్వంతరికి సైతం తీసిపోని విధం గా నాటువైద్య శాస్త్రవేత్తలుగా వ్యవహరిస్తూ ఆప్రక్రియనుగోప్యంగా ఉంచుతారు. వీరు చరిత్రకందని అపరశక్తులు కలవారు. ఆనాది నుంచి ఆటవిక జీవనం కలిగిన అడవి దివిటీలు. అడవిని ప్రేమి స్తూ, అడవినే ఆరాధిస్తూ కేవలం దుంపగడ్డల కోసం దుస్సేరుపొద చుట్టు షికారు చేసి, కర్ర పలుగు సాయంతో భూతల్లి గర్భాన్ని తొలిచి, ఆ భూమాతను క్షమించమని అడిగే రీతిలో ఘనమైన భూమి పండుగ, భువనమంత వినిపించే తన కొమ్ము బూరలతో కొలిచి నిరూపిస్తాడు. ఏ ఒక్క ఆదివాసీ కూడా పరిమితికి మించి చెట్టును గొడ్డలికి బలిచేయడు. ఎందుకంటే ఆదివాసీ ఎల్లప్పుడూ ప్రకృతి బిడ్డే. తొమ్మిది నెలలు కడుపున మోసిన తల్లి కంటే తన జీవన ప్రామాణిక వయస్సువరకు తనకు అన్నితానై సాకే అడవిని అమ్మగా ఆరాధిస్తాడు. అడవికి ఏరకమైన ఆపదవచ్చినా స్పంది స్తాడు. అడవికి సుస్తి చేస్తే అలమటిస్తాడు. చొరబాటుదారుల కన్ను అడవిపై పడితే విల్లంబులు ఎక్కుపెట్టి ప్రతిఘటిస్తాడు. ఎందు కంటే అడవి వనవాసీలపురిటి ఇల్లు. బ్రెజిల్ దేశ రాజ్యాంగం ప్రకా రం ఆదిమవాసులకు అడవులపై పూర్తి హక్కులు ఉంటాయి. ఆ ప్రాంతంలోకి ఇతరులు అడుగు పెట్టడం నిషేధం. 1998 నుంచి ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తోంది. సుమారు 8070 హెక్టార్ల వరకు ఉండే ఆప్రాంతంలో ఇలా నిషేధాజ్ఞలు విధించడం, స్వదేశీయులను కూడా అక్కడ అడుగుపెట్టవద్దని నిర్బంధించడంపై చుట్టుపక్కల ప్రాంతాల వారినుంచి ఎన్నో నిరసనలు ఎదురయ్యా యి. ఈ అడవుల్లోని అపారమైన ఖనిజ సంపద, గనుల తవ్వకా లపై కన్నేసిన మాఫియా శక్తులు, అడవులను ఆక్రమించుకుని వ్యవ సాయ యోగ్యంగా మార్చుకోవాలనుకుంటున్న స్థానికులు, అడవి జంతువులను వేటాడే అంతర్జాతీయ స్మగ్లర్లు అమెజాన్ అడవీ ప్రాంతంలోని ఆదిమవాసుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నా రు. కాబట్టి ఆ దేశంలో ఆదివాసీలను అటవీ రక్షకులుగా గుర్తించి వారికి హక్కులు కల్పించింది. ఇప్పుడిప్పుడే అభివృద్ధివైపు పయని స్తున్న ఆదివాసీలు బతుకుతెరువు కోసం పూర్వం నుంచి సామూ హిక వ్యవసాయం చేస్తున్నారు. ప్రకృతితో పోరాడుతూనే మరో పక్క ఆధిపత్య వర్గాలతో, ప్రభుత్వ వ్యతిరేక శక్తులతో పోరాటం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. ఆదివాసీలు మనుగడ కోసం చేస్తున్న ఈ పోరాటానికి అడ్డంకులు ఏర్పడటం గర్హనీయం. దట్ట మైన అడవి ఉన్న చోటనే సారవంతమైన భూసారం ఉంటుందని



పోడుకు ఉపక్రమిస్తాడు. ఇది ఒక విరుద్ధమైన చర్య అయినప్ప టికీ, అడవికి నష్టం కలగకుండా అతిజాగ్రత్తగా నేలమీద ఫల సాయం కోసం చేసే శ్రమ ఆరాటం ఆదివాసీలది. పోడు ఆదివాసీ ల జీవితం తప్ప భూమిని బూర్జువా, బడా పెట్టుబడిదారుల్లాగా ఆక్రమించుకునే 'భూ బకాసురులు'కాదు. తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవిస్తున్న అటవీ సంరక్షకులు భూమిపుత్రులు. ఆది వాసీల జీవనాధారం వ్యవసాయం కాబట్టి కేవలం జీవనం కోసమే నిర్ణీత ప్రదేశంలో చదును చేసి జొన్నలు, సజ్జలు, కొర్రలు లాంటి చిరుధాన్యాలు, వారికి అవసరమైన కూరగాయలు పండిస్తారు. పూర్వం ఏమాత్రం నాగలిని ఉపయోగించుకుండా చిన్న గొడ్డలి సాయంతో అడవిని కొట్టి సాగుచేసే పద్ధతిని ఇక్కడిఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోడు అని పిలుస్తారు. మధ్యప్రదేశ్‌లో 'పెండా' లేదా 'బేవార్' అని ఈశాన్య భారతదేశంలో 'జూమ్' అని అంటారు. వీటన్నింటి మధ్య కొద్దిపాటి వ్యత్యాసాలు ఉన్నప్పటికీ నాగా, నిషి లేదా కొండ తెగల వాసులు కర్రల సాయంతో నేలను చదును చేస్తారు. కొందరు గోదావరి పరివాహక ప్రాంతంలో చిన్నకర్రల సాయంతో, నేలకు రంధ్రాలు చేస్తూ చిరుధాన్యాలు చల్లుతారు. మొత్తం ఆసియా ఖండంలోని ఆదివాసీలలో ఈ మూస పద్ధతి కొనసాగుతోంది. దాదాపు 17వశతాబ్దం నుండి కేవలం అడవులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు మరోఉపాధి లేకపో వడంతో ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అటవీ ఉత్పత్తులైన బంక, తేనె, ఇప్పపువ్వు, చిల్లగింజలు, వంట చెరకులను పోగుచేసుకుని అమ్ముకుంటున్న ఆదివాసులు క్రమేపీ పోడువ్యవసాయంపై దృష్టి పెట్టారు. అడవిలో నీటివసతి ఉన్నచోట చిన్నచిన్న పొదలు, మొక్క లను చదును చేసి వ్యవసాయం చేసుకోవడం ఆరంభించారు. భూమి ధరలు పెరుగుతున్నందున గిరిజనేతరుల ఆక్రమణ మొద లయ్యాయి. స్థానిక నాయకుల ప్రమేయంతో బినామీల పేర పోడు విస్తీర్ణం అమాంతం పెరిగింది. తెలంగాణలో మొత్తం అడవి విస్తీర్ణం 26,90,370 హెక్టార్లు ఉన్నట్లు ప్రభుత్వలెక్కలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇందులో పోడు వ్యవసాయం పేర 2,94,693 హెక్టార్ల అడవి ప్రాంతం ఆక్రమణలో ఉన్నట్లుతెలుస్తోంది. అందులో గిరిజనే తరుల భూమి ఎక్కువ ఉండటంతో తరచు పోడు వివాదం చెల రేగుతున్నది. పైగా ఈ భూములపైన రెవెన్యూ, ఫారెస్టు శాఖల సమన్వయం లేకపోవడం కూడా పోడువివాదాలకు దారితీస్తున్నది. రెవెన్యూ, ఫారెస్టు అధికారులు రాజకీయ నాయకులకు అనుకూలం గా మసలడంవల్ల పోడు వివాదానికి అంతంలేదు. ప్రతీసారి పాలక పక్షానికి, ప్రతిపక్షాలకు పోడు ఒకరాజకీయ అస్త్రంగా మారడంతో ఆదివాసీల గోడు పట్టించుకునే నాథుడేలేడు. పోడు భూమి తర తరాలుగా వస్తున్న ఆదివాసీల వారసత్వ సంపద. అటవీహక్కుల చట్టం ప్రకారంగా పట్టాలు ఇవ్వకపోవడంతో అటవీశాఖ అధికారు లకు, ఆదివాసీలకు మధ్య వివాదాలు రోజురోజుకు ముదిరి నిర సన చేపట్టినప్పుడలాల లాఠీ చార్జీలు కాల్పులు జరుగుతున్నాయి. రాళ్లదాడులు, చెట్లకు కట్టేసి కొట్టడాలు వంటివి ఈ మధ్యకాలంలో వారి పొలాల వద్ద జరుగుతున్న సంఘటనలు మరో ఇంద్రవెల్లి ఘటనను తలపిస్తున్నాయి. దశాబ్దాలుగా పోడు భూములను నమ్ము కుని బతుకీడుస్తున్న ఆదివాసీలను తల్లిగర్భం నుండి పేగును వేరు చేసినట్లుగా తమ భూములను అప్పనంగా గుంజుకుంటుంటే వారు బతకడం ఎలా? పోలీసులు, అధికారులు ఆదివాసీల గుడిసెలను ధ్వంసం చేయడం, సాగు భూముల్లో ట్రెంచ్ ఏర్పాటు చేయడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కుల చట్టం ప్రకారం న్యాయం జరగకపోతే భవిష్యత్‌లో కుమరంభీమ్, ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తితో జల్ జంగల్ జమీన్ నినాదంతో మరో పోరాటానికి ఆదివాసీలు సన్నద్ధం కాకముందే పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలి. ●

# పేర్ల మార్పు ప్రగతికి సూచికా!


**రావుశ్రీ**

ఇటీవల అనేక నగరాలు, పట్టణాలకు పేర్లు మార్చడం ద్వారా దశ, దిశ మారుతుంది అని చెబుతున్నారు. ఇదివాస్తవం కాదని గ్రహించాలి. చిన్న చిన్న వర్షాలకు కూడా నగరాలు పట్టణాలు వరదల్లో చిక్కుకొని తల్లడిల్లుతున్నాయి. తాజాగా బెంగళూరు పరిస్థితి కళ్లముందే కదలాడుతూ ఉంది. ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటినగరాలు తరచూ వర్షాల వలన విలవిల్లాడుతున్నాయి. ప్రజలు తీవ్రమైన ఇక్కట్లు పడుతు న్నారు. కావున పేర్లమార్పు ద్వారా అభివృద్ధి జరగదు అని గమ నిస్తూ, వాస్తవంగా నగరాలఅభివృద్ధికి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం తో పట్టణాభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేసి, రాబోయే అవసరతలను దృష్టిలో ఉంచుకుని నవీన నగరాలుగా తీర్చిదిద్ద డానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సెనెక్స్, నిఫ్టీ సూచికలు ఎన్నివేల పాయింట్లుపైకి పెరుగుతున్నా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మనదిఐదవ స్థానం సాధించినా, బిలియనీర్ల జనాభా పెరుగుతున్నా, వాస్తవ భారతీయ సామాన్యప్రజల ఆర్థిక సామా జిక పరిస్థితులు ఎలా ఉన్నవి అనేదే ప్రధాన అంశం. దేశంలో ఒకపక్క 28 కోట్ల ప్రజల ఆకలికేకలు, మహిళలు బాలికల్లో పౌష్టికాహార లోపం, నిరుద్యోగంతో యువత సతమతం, ఆకా శాన్ని అంటుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరం. మరోపక్క అందరికీ అందని ద్రాక్షవలే విద్యా, వైద్యం, సామాజిక అంతరాలు, లైంగికదాడులు, ద్రవ్యోల్బణం పడగవిప్పి నాట్యం చేస్తూ నూటికి డెబ్బైశాతం జనాభా అనేక ఇబ్బందులుపడుతున్న సందర్భంలో, సంఖ్యలు, సూచికలు పెరిగినా, వివిధ ప్రాంతాలు, పట్టణాలు, రాష్ట్రాల పేర్ల మార్పుతో వచ్చే ప్రయోజనం ఏమిటి అనేది ప్రజాస్వామ్య, అభ్యుదయ భావాలు కలిగినవారికి వస్తున్న, వేధిస్తున్న మిలియన్ల డాలర్ల ప్రశ్న. అదే సమయంలో సామాన్య ప్రజలకు కలిగే లాభంఏమిటి? దేశ సంపదతో సుమారు27శాతం పైబడిన సంపద కేవలం ఒకశాతం ధనికులవద్ద ఉన్నంతకాలం, దేశంలో వాస్తవ అభివృద్ధి, జీవన ప్రమాణాలు ఎండమావి వలే ఉంటాయి అనేది వాస్తవం. ఐక్యరాజ్యసమితి ఆశించే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఆమడదూరంలో ఉంటాయి. కావున పాల కులు ఎల్లప్పుడూ ప్రజల కనీస అవసరాలైన ఆహారం, నీరు, నీడ, విద్య, వైద్యం అందేటట్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేటట్లు, దిగుమతులు తగ్గి, ఎగుమతులు పెరిగేటట్లు, దేశం స్వయం సమృద్ధి సాధించినప్పుడు మాత్రమే దేశాభివృద్ధి శాశ్వతంగా ఉంటుంది అని గ్రహించాలి. 1920లో బ్రిటిష్ వారి కాలంలో మనదేశ రాజధాని కలకత్తా నుండి న్యూఢిల్లీకి మార్చిన సందర్భంగా పాలనా ప్రదేశాన్ని కింగ్స్‌వే నామకరణం చేయగా, స్వాతంత్ర్య అనంతరం దానిని రాజ్‌పథ్‌గా మార్చినారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తిరిగిఈ ప్రాంతాన్ని కర్తవ్యపథ్‌గా పేరుమార్చి తన ప్రాబల్యాన్ని పెంచుకునే ప్రయత్నంచేస్తున్నారు. ముఖ్యంగా మొగలుల, ముస్లిం, బ్రిటిష్ పాలకుల నిర్మాణాలు, నగరాల పేర్లను మార్చడంద్వారా తమ ఐడెంటిటీ పెంచుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎన్నో చారిత్రక ఘట్టాలు, చరిత్ర పుటల నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే భాషాపరంగా ముంబయిని ముంబైగా కలకత్తాను కోల్‌కతాగా, మద్రాసును చెన్నైగా ఒరిస్సాను ఒడిశాగా మార్పులు వచ్చాయి. ఇక ప్రస్తుత కేంద్రప్రభుత్వం తనఐడెంటిటీని విస్తృత పరుచుకోవడానికి ఇంకా అనేక నగరాలు, పట్టణాలు ప్రదేశాల పేర్లు మార్చే పనిలో నిమ గ్నమయ్యారు. ఒక దేశ ప్రగతికి అనేక సోపానాలు కలిసి ఉం టాయి. వివిధ వ్యక్తుల, దేశాల ప్రభావం, సంస్కృతి సంప్రదా యాల ప్రభావం ఉంటుంది అనిగ్రహించాలి. అటువంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్పులకు పూనుకోవాలి. కావున చరిత్ర ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నాలు చేయరాదు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షాలు లేకుండా పాలన చేయాలను కోవడం నిజంగా నిరంకుశ పాలనకు నిదర్శనం. ●

# ప్రజలకు చేరువ చేసిందెవరు? నిషేధిస్తున్నదెవరు?

**చలపాక ప్రకాష్**

ఇటీవల కాలంలో కేంద్రప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడుకను నిషేధించింది. అలాగే గతవారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు ఒక బహిరంగ సభలో ఫ్లెక్సీ బ్యానర్లను ఎవర్నీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిషేధిస్తున్నట్లు ప్రకటించేసి ఆశ్చర్య పరిచేశారు. ఇది ఎంతవరకు సబబు అన్నది ఒక ప్రశ్న? అయితే భవిష్యత్ తరాలకు ఇబ్బంది కలగచేసే ఈ ప్లాస్టిక్ ఫ్లెక్సీభూతాన్ని నిషేధించడం ఎంతమాత్రం తప్పుకాదు. కాని ఏదైన కొత్త ఉత్పాదన కనిపెట్టినప్పుడు దాని ప్రయోజనాలు వెనుక మంచి, చెడలను పరిశీలించి, పరిశోధించిన తరువాతే దానిని మార్కెట్‌లోకి ప్రవేశ పెడతారు. దాని మంచి, చెడులను కూలంకషంగా పరిశోధించి, అది ప్రజలకు హాని కలిగించనిరీతిలో ఉన్నప్పుడే మార్కెట్లో ప్రవేశ పెట్టడానికి వినియోగిస్తారు. ఆ ఉత్పత్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ దానికి సర్టిఫైచేసి లైసెన్స్ ఇచ్చేందుకు అధికారిక ప్రత్యేక పర్యవేక్షణా శాఖలను నియమిస్తాయి ప్రభుత్వాలు. ప్రజల చెంతకు అతి తక్కువ ధరలలో, అందరికీ అందుబాటులోకి తెచ్చి, పూర్తిగా వాటికి అలవాటు పడిపోయి తరువాత చాలాకాలానికి ఆ ఉత్పత్తులు సృష్టించే విషాన్ని గ్రహించి నాలుక కర్చుకొని ఇంత వరకు వచ్చిన ఉత్పత్తులను ఒక్కసారిగా నిషేధిస్తూ ప్రకటించడాన్ని ఏమనాలి? ఇది ఎవరి తప్పిదం? ఉదాహరణకి చెప్పాలంటే ఒక ప్పుడు మార్కెట్‌లోకి అంగళ్లకు వెళ్లే మనిషి చేతిలో గుడ్డ సంచో, లేక వైర్‌బుట్టో ప్రత్యేకంగా తీసుకొనివెళ్లేవారు. వారుకొన్న సరుకు లను అందులో పెట్టుకొని తమ ఇళ్లకువచ్చేవారు. కాని ఈ ప్లాస్టిక్ కవర్లు ప్రవేశపెట్టిన తరువాత మార్కెట్‌కు వెళ్లే మనిషికి సంచులు, బుట్టలు తీసుకెళ్లే బాధలేకుండా అప్పటివరకు ఉన్న పాత అలవాట్ల ను కూకటివేళ్లతో పెకిలించేసినంత పనిచేసింది. ఒకప్పుడు బుట్ట, సంచి అన్నవి ఉండేవట అని చెప్పుకునేంత విధంగాకాలంలో కొంగ్రొత్త మార్పుకు తీసుకు వచ్చేసింది. ఒక సగటు మనిషి ఒక సంచి కొనాలన్నా, ఒక బుట్ట కొనాలన్నా కనీసం ఇరవై నుంచి అరవై రూపాయల వరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుంది. కానిప్లాస్టిక్ కవర్లురాకతో అంతపెద్దఖర్చును తగ్గించేసి కేవలం అర్థ రూపాయో, రూపాయో మాత్రమే అయ్యేంతగా తగ్గించేసింది. అంటే అతిచౌకగా లభ్యమవుతున్న కవర్ల వాడుక వలన అప్పటి వరకు బజారుకు వెళ్లే మనిషి సంచులు, బుట్టలు తీసుకెళ్లే పరిస్థి తిని పూర్తిగా అలవాటు తప్పించేసింది. అదీకాక బజార్లో కొన్న సరుకులకు ఆ షాపులవారు ఉచితంగా ఇవ్వడం ప్రారంభించడంతో ఇక బజారుకెళ్లే మనిషికి ఎన్నిఅంగళ్లలో ఎన్నిసరుకులు కొంటే అన్నికవర్లు ఉచితంగా లభిస్తుండటంతో కవర్ల వాడుక పూర్తిగా ఇబ్బడిముబ్బడిగా సాగుతున్నది. అప్పటివరకు పెళ్లిళ్లలో ఫంక్షన్లలో మంచినీరు తాగేందుకు సిల్వర్ గ్లాసులు, స్టీల్ గ్లాసుల వాడకం ఉంటే దానిని ప్లాస్టిక్ గ్లాసులు వాడుకవచ్చి పూర్తిగా తుడిచిపెట్టేసిం ది. ఇలా అనేక రకాల ప్లాస్టిక్‌ఉత్పాదనలు రూపాంతరం చెంది వాటివాడుక వల్ల కవర్లు, ప్లాస్టిక్ గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి భూగర్భంలోకి కలవలేని పరిస్థితిలో పర్యావరణానికి కాలుష్యం తెచ్చిపెట్టి మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా ఉత్పన్నమయ్యే పరి ణామాలకు ఎదురుకావడంతో ఇప్పుడు కేంద్రం నిద్రలేచింది. భూమి లోకి కలువని విధంగా రూపొందించిన కొన్ని రకాల తక్కువ మైక్రో మోతాదు కలిగిన ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించింది. ఈ నిషేధిత ప్రకటనలు పలుమార్లు ప్రయోగించినప్పటికీ కొన్ని సందర్భాల్లో చూసీచూడనట్లు ప్రవర్తించింది. ఎప్పటికప్పుడు ఇక నుంచి పూర్తి నిషేధంఅంటూ అనేకసార్లు నిషేధ అస్త్రం ప్రజలమీద ప్రయోగిస్తూ ఉన్నది. కవర్లు అమ్మే దుకాణాలను భారీ అపరాధ రుసుములు



వడ్డించింది. కవర్లు వాడుతున్న ప్రజలపై కొన్ని ప్రాంతాలలో నామ మాత్రపు ఫైన్‌లు వసూలు చేసి కవర్లు వాడకుండా భయపెట్టింది. మళ్లీ కొన్నిరోజులకు అంతా మామూలే. షాపుల్లో ప్లాస్టిక్‌అమ్మడం, అవి ప్రజలు వాడుతూ ఉండటం, ప్రభుత్వాలు నిషేధిస్తూ ప్రకట నలు చేయడం సర్వసాధారణమైపోయి ఈమాటలు ఎవరూ పట్టిం చుకోలేని విధంగా పలుచన అయిపోతున్నది. ప్లాస్టిక్ అమ్మే షాపు లపై కొనివాడే ప్రజలపై అసలు పలుమార్లు ఇలా ప్రభుత్వం నిషే ధాజ్ఞలు ప్రయోగించేకంటే, ఏకంగా ప్లాస్టిక్‌ను ఉత్పత్తిచేసే కర్మా గారాల లైసెన్సులను రద్దుచేసి తయారీ కాకుండా ఆపగలిగితే ఇక ప్లాస్టిక్ సృష్టే జరగదు కదా. ప్రజలకు వాటి ఉత్పత్తులు లభ్యం కానప్పుడు ప్రజలే వాటి స్థానంలో ప్రత్యామ్నాయంచూసుకుంటారు కదా అందరి వాదనగా ఉన్నదిప్పుడు. సాధారణ మనిషే ఇలా ఆలోచించగలిగినప్పుడు దీనిని ఆచరణలో పెట్టి ప్రజలలో మార్పు తీసుకురావలసిన ప్రభుత్వాల ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ కర్మాగా రాలను ఎందుకు పూర్తిగా నిషేధించే సాహసం చేయడం లేదు. దీనివెనుక బడా కంపెనీల నుంచి పాలకులు పొందే లబ్ధి ఏమిటి అన్న దురాలోచనలకు దారి తీసే పరిస్థితులు కలుగుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు ఫ్లెక్సీ బ్యానర్లని, కటౌ ట్లని నిషేధిస్తూ బహిరంగ ప్రకటన చేయడం వెనుక స్వప్రయోజ నాలున్నాయన్న విమర్శలు తాండవిస్తున్నాయి. గతంలో ఫ్లెక్సీలను వాడకుండా కేవలం సాహిత్య సభలలో వాడే బ్యానర్లను గుడ్డ బ్యానర్లే వాడాలని కంకణం కట్టుకున్నారు. ఫ్లెక్సీల వలన పర్యావర ణానికి ముప్పు ఏర్పడతుందని ముందుగానే పసిగట్టిన వాళ్లలో రచయితలు ముందే ఉన్నారు. ఫ్లెక్సీల వలనగుడ్డ బ్యానర్లు రాసే వాళ్ల ఉపాధి కోల్పోతారని, కనుక ఫ్లెక్సీల వాడకూడదని తీర్మానిం చుకునే వాళ్లమే ఇప్పుడు ఫ్లెక్సీలను వాడవలసిన పరిస్థితికి దిగ జారామంటే దాని వెనుక ఎంత సామాజిక మార్పు జరిగిందో అర్థంచేసుకోవడం చాలాకష్టం. ఈ గుడ్డ బ్యానర్లురాసే ఆర్టిస్టుల దగ్గర మరెందరో సహాయ ఆర్టిస్టులు ఉపాధి కలిగి ఉండేవారు. కాలంలో వచ్చిన మార్పు, ఫ్లెక్సీలరాక కొత్త చేర్పుతో అప్పటికీ బ్యానర్లు రాయించాలంటే వారం, రెండు వారాల కాలం పడితే, ఈ ...నిమిషాలలో మనకి నచ్చిన ఫొటోలతో, ...డి అతిభారీ సైజులో బ్యానర్లు క్షణాలలో ...కీ అందుబాటులోకి వచ్చేసిననట్లయింది. ...షయంలో కూడా అది అతి చౌకగా కేవలం ...డం, అదీ నచ్చిన రీతిలో ఫొటోలతో సహా ...వుతుండడం వలన ఇక గుడ్డ బ్యానర్లు రాసే ...ల్లిపోయినట్లయింది. కాని తక్కువ సమయంలో ... ఆయారయ్యే ఈ ఫ్లెక్సీలు రాకతో వీరి జీవనోపాధి కి గండి కొట్టబడి, పూర్తిగా ఈ ఆర్టిస్టులు కనుమరగయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది. ఇప్పుడు ఈ కాలంలో ఇటువంటి ఆర్టిస్టుతో బ్యానర్ రాయించాలని, పర్యావరణ రక్షణకు తోడ్పడాలని ప్రయత్నిద్దామన్నా కనుచూపు మేరలో ఆర్టిస్టుల జాడా కనిపించట్లేదు. ఇటువంటి సందర్భంలో ఇప్పుడు ముఖ్యమంత్రి ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రకటన చేయడం వలన బ్యానర్లు వాడే వారికి ప్రత్యామ్నాయం కనిపించక ఆగమ్యగోచర పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. తక్కువసమ యంలో చౌక ధరలలో దొరికుతున్నాయని ప్రజలకు అలవాటు చేసిన ప్రభుత్వాలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా నిషేధించడం ఎంతవరకుఫలప్రదం కాగలుగుతాయి అన్నది ప్రశ్నా ర్థకం. పర్యావరణానికి ముప్పువాటిల్లే ఇటువంటి వాటిపై లోతుగా పర్యవేక్షణ లేకుండా ప్రజలకు అలవాటు చేసేసి, ఇప్పుడు ప్రజల పైనే నిషేధాజ్ఞలు ప్రయోగించడం ప్రభుత్వాల వైఫల్యాలు కావా. అవి వీరి తప్పిదాలు కావా? ఇటువంటి సమాజానికి పర్యావరణా నికి ముప్పువాటిల్లే ప్రయోగాలు చేసినవారు వాటిఉత్పత్తులను గుడ్డిగా మార్కెట్‌లో ప్రవేశపెట్టిన పాలకుల చేష్టలు ద్వంద్వవైఖరి. వీరిలో ఎవరు శిక్షార్హులు? కొన్న వాడా? తయారీదారా? అని కను గొన్నవాడా? మార్కెట్‌లోకి గుడ్డిగా ప్రవేశపెట్టినవాడా? ఎవరు? ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 223, పేజీలు : 10+4 వెల : 6.50






ఆసియా కప్ విజేత శ్రీలంక

## మోడీ, కెసిఆర్, జగన్, చిరంజీవి ప్రభృతుల నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 11:** రెబల్ స్టార్ కృష్ణంరాజు మరణం పట్ల రాజకీయ ప్రముఖులు,సినీనటులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సినీనటుడిగానే కాకుండా,కేంద్ర మంత్రిగా కృష్ణంరాజు తనదైన ముద్ర వేశారని రాజకీయ ప్రముఖులు కొనియాడారు. కృష్ణంరాజు నటకౌశలాన్ని రాబోయే తరాలు గుర్తుంచుకుంటాయని సమాజసేవలోనూ ఆయన ముందుండేవారని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు గవర్నర్ తమిళిసై ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెబల్ స్టార్ కృష్ణంరాజు మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం తెలిపారు. కృష్ణంరాజు పార్థీవ దేహానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నివాళులర్పించారు. పార్టీకి నిస్వార్థంగా ≫6



## తెలుగు సినీ నటదిగ్గజం

# కృష్ణంరాజు ఇకలేరు

**దాదాపు 5 దశాబ్దాలుగా చలన చిత్ర 'రెబల్ స్టార్'**

భక్తకన్నప్ప, మనవూరి పాండవులు, అమరదీపం, బొబ్బిలి బ్రహ్మన్న వంటి హిట్ చిత్రాలతో ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం

దీర్ఘ అస్వస్థతతో ఆస్పత్రిలో కన్నుమూత

నేడు మెయినాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** టాలీవుడ్ ప్రముఖ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 3.25కు తుదిశ్వాస విడిచారు. కృష్ణంరాజు మధుమేహం, పోస్టు కొవిడ్ సమస్యతో బాధపడుతున్నారని, కార్డియాక్ అరెస్ట్ వల్లచనిపోయారని డాక్టర్లు వెల్లడించారు.కాగా కృష్ణంరాజు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో 1940లో జనవరి 20న ≫6



## నేటి నుంచి సంజయ్ పాదయాత్ర

**నాలుగో విడత 22 వరకు**

**హైదరాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నాలుగవ విడత ప్రజాసంగ్రామ యాత్ర కోసం సర్వం సిద్ధమైంది. ఈనెల 11వ తేది సోమవారం నుంచి ఈనెల 22వ తేది వరకు పాదయాత్ర కొనసాగనుంది. ఈసారి ప్రధానంగా మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని ప్రాంతాల మీదుగా బండి సంజయ్ పాదయాత్రను కొనసాగించనున్నారు. గణేష్, విజయదశమి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఈ సారి పాదయాత్ర 10 రోజులకే పరిమితం చేశారు. కుత్బుల్లాపూర్, కుకట్‌పల్లి, సికింద్రాబాద్, కంటోన్మెంట్, మల్కాజిగిరి, మేడ్చేల్, ఉప్పల్, ఎల్‌బినగర్, ఇబ్రహింపట్నం మీదుగా పాదయాత్ర కొనసాగనుంది. ఈ పాదయాత్ర మూడు కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉండడంతో ఆయా కమిషనరేట్లకు పాదయాత్ర వివరాలను అందిజేసామని, అనుమతిపై రాతపూర్వక అనుమతి ఇవ్వలేదని, తాము ఇచ్చినట్లుగానే భావిస్తున్నామని నేతలు అంటున్నారు. ≫6

# దేశాన్ని కాపాడుకుంటాం

కొత్త పార్టీపై కుమారస్వామితో విస్తృత చర్చలు జరిపిన సిఎం కెసిఆర్

విధివిధానాలపై కసరత్తు

బిజెపి ముక్తభారత్ కోసం సమష్టికృషి

దేశంలో రైతురాజ్యం రావాలి..



ఆదివారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు11:** దేశంలో విచ్ఛిన్నకర పాలన ధోరణులు రోజురోజుకు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజల నడుమన విభజన సృష్టించే కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదివారంనాడు తనను కలిసేందుకు ప్రగతి భవన్‌కు వచ్చిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామితో పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాదకర స్వార్థ రాజకీయ పంథాను,దాని పర్యవసానాలను చర్చించిన ఇరువురు నేతలు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో దేశాన్ని మత విద్వేషపు ప్రమాదకర అంచుల్లోకి నెట్టబడకుండా కాపాడుకుంటామని వారిరువురు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దిశగా దేశ ప్రజాస్వామిక సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులన్నీ ఐక్యం కావాల్సిన అవసరం ఉన్నదని వారు గుర్తించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రత్యామ్నాయం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్‌తో అన్నారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి దేశ గుణాత్మక ప్రగతి కోసం తన వంతు సహకారాన్ని అందించాలని,అందుకోసం రాజకీయ పార్టీని స్థాపిస్తే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కుమారస్వామి తెలిపారు. కాగా,బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే అనే అభిప్రాయం దేశ ప్రజల్లో సన్నగిల్లిందని,కాంగ్రెస్ నాయకత్వంపై దేశ ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయిన పరిస్థితులే నేడు కనిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామిక సమాఖ్య స్ఫూర్తి ఫరిడవిల్లేలా ప్రాంతీయ పార్టీల ఐక్యత నేటి దేశ రాజకీయ తక్షణావసరమని వారు చర్చించారు.

**తెలంగాణ వ్యాప్తంగా వత్తిడి**

జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి,తెలంగాణ మాదిరిగానే దేశాన్ని కూడా నడిపించాలనే తనపై రోజురోజుకూ వత్తిడి పెరుగుతున్న విషయాలను సిఎం కెసిఆర్, కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామికి వివరించారు. మతతత్వ బిజెపిపై, మోడీ ప్రజావ్యతిరేక,నిరంకుశ వైఖరిపై పోరాడాలని ప్రజలు హర్షధ్వానాలతో, నినాదాలతో జిల్లాల పర్యటన సందర్భంగా ప్రతి చోటా బహిరంగ సభలో ప్రజలు తమ మద్దతు తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రగతిపథంలో నడుస్తున్న తెలంగాణను నిత్యం ఇబ్బందులకు గురిచేస్తూ అనేక రకాలుగా ఆటంకాలు సృష్టిస్తున్న బిజెపిపై ప్రజలు పూర్తి వ్యతిరేక ధోరణితో ఉన్నారని అన్నారు. చివరకు తమ సొంత టిఆర్ఎస్ పార్టీ నేతలు కూడా గ్రామ స్థాయి నుంచీ,జిల్లా,రాష్ట్ర స్థాయి అధ్యక్ష,కార్యదర్శి వర్గాలు కూడా జాతీయ పార్టీని స్థాపించి,బిజెపిని ఇంటికి సాగనంపాలని ముక్తకంఠంతో తీర్మానాలు చేస్తున్నాయని సిఎం కెసిఆర్ వివరిం చారు. వ్యవసాయాధారిత భారతదేశంలో తెలంగాణలో ≫6

## కెసిఆర్ జాతీయ పార్టీకి మద్దతు ఇస్తాం

-కుమారస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు11:** సకల వర్గాలను కలుపుకుంటూ ముందుకు సాగి,ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత పంథాలో తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అపార అనుభవం ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశానికి ఎంతో అవసరం ఉన్నదని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్.డీ.కుమారస్వామి స్పష్టం చేశారు. అరవయేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ దేశం గర్వించేరీతిలో తెలంగాణను ప్రగతి పథాన నడుపుతున్న కెసిఆర్..దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటుకు ముందునడుస్తూ,క్రియాశీలక భూమిక పోషించాలని, ≫6



## నేటి నుంచి మళ్లీ అసెంబ్లీ

కేంద్ర విద్యుత్ చట్టంపై సభలో లఘు చర్చ

కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్న మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు11:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల విరామం తర్వాత సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ఉభయసభలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభంలో దివంగత మాజీ ఎమ్మెల్యే భీమపక భూపతిరావు మృతికి సంతాపం తీర్మానం చేయనున్నారు. ఆ తర్వాత కేంద్ర విద్యుత్ చట్టంపై లఘు చర్చ చేపట్టనున్నారు. అనంతరం తెలంగాణ జిఎస్టీ సవరణ బిల్లును సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రవేశపెట్టనున్నారు. వీటితో పాటు మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సభ ముందుకు తీసుకురానున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి సవరణ ≫6



ద్వారకా పీఠాధిపతి శంకరాచార్య స్వరూపానంద సరస్వతి స్వామీజీ అస్తమయం 9లో



వేములవాడ మండలం పాజుల్‌నగర్ బ్రిడ్జి వద్ద ఆదివారం వాగులో కొట్టుకుపోతున్న కారు

# ముంచెత్తిన వానలు

వేములవాడ పాజుల్‌నగర్‌లో కారు గల్లంతు

మృత్యువాత పడిన అవ్వ, బాలుడు.. ఇద్దరు సురక్షితం

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాను వరదలు ముంచెత్తాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు నిండి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని మానేరు వాగు, వేములవాడ మూలవాగు, నక్కవాగులు పారుతుండడంతో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. శనివారం కురిసిన భారీ వర్షానికి సిరిసిల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన శాంతినగర్, పాతబస్టాండ్, సర్దార్‌నగర్, అనంతనగర్, వెంకంపేట, సంజీవయ్యనగర్, అశోక్‌నగర్ తదితర ప్రాంతాలు వరదలతో నిండిపోయి ప్రవహించాయి. మోకాళ్ళ లోతు నీరు రావడంతో ఈ ప్రాంతాల్లో ప్రజలు ఇండ్లకే ≫9

## పలు జిల్లాలో కుండపోత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు11:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆదివారం జయశంకర్ భూపాలపల్లిలో అత్యధికంగా 110 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవ్వగా మిగతా జిల్లాలోనూ అధిక వర్షపాతం నమోదయ్యిందని వాతావరణ శాఖ తెలిపింది. కొంకణ్ తీరం నుంచి మహారాష్ట్ర తెలంగాణ దక్షిణ చత్తీస్‌గఢ్,ఉత్తర ఎపి మీదుగా అల్పపీడన ప్రాంతం వరకు ఉన్న ద్రోణి ఆదివారం బలహీన పడిందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం యుపి దక్షిణ ఒడిశా తీరాలకు దగ్గరలోని పశ్చిమమధ్య ఆనుకొని ఉన్నవాయువ్య బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయువ్యదిశగా కదిలి ఆదివారం ఉదయం 5-30 గంటలకు వాయుగుండంగా బలపడిందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా కదిలి రానున్న 24గంటల్లో దక్షిణఒడిస్సా,దక్షిణ చత్తీస్‌గఢ్‌మీదుగా వెళుతూ బలహీనపడేఅవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# జెఇఇలో తెలుగు కళ


టాప్ టెన్‌లో ఐదుగురు తెలుగు విద్యార్థులే

ఆలిండియా 2, 4, 6, 8, 10 ర్యాంకులు

బాంబే జోన్‌కు చెందిన విద్యార్థి శిశిర్‌కి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్

నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని ఐటీ, ఎన్‌ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ)-2022 అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. టాప్-10లో ఐదుగురు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. ఆలిండియా 2, 4, 6, 8, 10 ర్యాంకులను సాధించారు. ఆలిండియా 2వ ర్యాంక్‌ను పోలు లక్ష్మిసాయి లోహిత్‌రెడ్డి, 4వ ర్యాంక్‌ను వంగపల్లి సాయి సిద్ధార్థ్, 6వ ర్యాంక్‌ను పోలిశెట్టి కార్తికేయ, 8వ ర్యాంక్‌ను కె దీరజ్, 10వ ర్యాంక్‌ను జ్ఞాన మహేష్ సాధించారు. ఇక ఆలిండియా మొదటి ర్యాంక్‌ను బాంబే జోన్‌కి చెందిన ఆర్‌కే శిశిర్ సాధించాడు. బాలికల విభాగంలో ఢిల్లీ జోన్‌కి చెందిన తనిష్క కబ్రా ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించింది. జేఈఈ-2022 అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఐటీ బాంబే ఆదివారం ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నేటి(సోమవారం) నుంచి ఐటీ, ఎన్‌ఐటీ, ఐఐఐటీ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. దేశంలోని 23 ఐటీల్లో మొత్తం 16,598 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో బాలికలకు 1567 సీట్లను సూపర్ న్యూమరరీ కింద కేటాయిస్తారు. ఐటీల్లో అత్యధికంగా మెకానిక్ ఇంజనీరింగ్‌లో 2129 సీట్లు అందబాటులో ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ఆగస్టు 28న జేఈఈ-2022 అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 1,60,038 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 1,55,538 మంది హాజరయ్యారు. వారిలో 40,712 మంది అర్హత సాధించినట్లు ఐటీ బాంబే ప్రకటించింది. ఫలితాల్లో బాంబే జోన్‌కి చెందిన ఆర్‌కే శిశిర్ 360 మార్కులకుగానూ 314 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు. బాలికల విభాగంలో ఢిల్లీ జోన్‌కి చెందిన తనిష్క కబ్రా 360 మార్కులకు గానూ 277 మార్కులను సాధించి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. పరీక్షకు బాలురు 1,24,914 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,21,930 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో 34,196 మంది అర్హత సాధించారు. ఇక బాలికల విషయంఒ 35,124 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 33,608 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో కేవలం 6,516 మంది మాత్రమే అర్హత సాధించారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.36 కోట్లు

మరణాలు-65.16 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 5,072

మరణాలు - 7

రాష్ట్రంలో కొత్తగా **88 కేసులు** మృతులు జీరో

6లో

# విఆర్‌ఎల సమ్మె పట్టదా?

50 రోజులు గడిచినా అపరిష్కృతమేనా!

నల్లగొండ జిల్లాలో ఒకరు ఆత్మహత్య

నేడు మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 50 రోజులుగా విఆర్‌ఏలు సమ్మె బాట పట్టినప్పటికీ... సమస్య పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. వీఆర్‌ఏలు దశలవారీగా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైఇప్పటి వరకు ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడగా, 26 మంది గుండెపోటు, అనారోగ్యం, రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణించారు. శనివారం నల్గొండ జిల్లా ఊట్లపల్లిలో వెంకటేశ్వర్లు అనే వీఆర్‌ఏ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయన మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ వీఆర్‌ఏలు అంత్యక్రియలు చేయకుండా నిరసనలు చేపట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు వీఆర్‌ఏలను అరెస్టు చేసి అంత్యక్రియల కార్యక్రమాన్ని ఆదివారం పూర్తి చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి సోమవారం మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 48 గంటల ముందే వీఆర్‌ఏలను అరెస్టుల చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. ఇదిలా ఉండగా, వీఆర్‌ఏల న్యాయపరమైన ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ప్రకటించింది.ఇప్పటికే వీఆర్‌ఏ జేఏసి నేతలు టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ≫9

# కృష్ణం రాజు ఇకలేరు

>> జన్మించారు..కృష్ణంరాజు జీవిత భాగస్వామి శ్యామలాదేవి. కృష్ణంరాజుకు ప్రసీద, ప్రకీర్తి, ప్రదీప్తి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన సోదరుడు ఉప్పలపాటి సూర్యనారాయణరాజు కుమారుడే ప్రముఖ హీరో ప్రభాస్. చదవు పూర్తికాగానే కొన్నేళ్లు జర్నలిస్టుగా పనిచేశారు. హీరోగా సినీరంగ ప్రవేశం చేసినప్పటికీ విలన్‌గానూ ఆలరించారు.

ఆస్పత్రి నుంచి ఆయన మృతదేహాన్ని జూబ్లీహిల్స్‌లో నివాసానికి తీసుకు రాగా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు కృష్ణంరాజు పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. విజయనగర సామ్రాజ్య క్షత్రియ రాజవంశానికి చెందిన.. రెబల్‌స్టార్‌గా పేరుగాంచిన కృష్ణంరాజు రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించారు. 1991లో క్రియశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1998 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరిన ఆయన కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు.1999 మధ్యంతర ఎన్నికల్లో నర్సాపురం లోక్‌సభ స్థానం నుంచి గెలిచి వాజ్‌పేయి హయాంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. మార్చి 2009లో భారతీయ జనతా పార్టీని వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో రాజమండ్రి నుంచి లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత మరోసారి బిజెపిలో చేరారు. కృష్ణంరాజు 1966లో ‘చిలకా గోరింకా ” సినీరంగ ప్రవేశం చేశారు.చివరిసారి నటించిన చిత్రంలో రాధే శ్యామ్’లో పరమ హంస పాత్రలో నటించారు. కృష్ణంరాజు దాదాపు 187 చిత్రాల్లో నటించారు. జీవన తరం గాలు, కృష్ణవేణి, భక్తకన్నప్ప, అఈమర దీపం, కటకటాల రుద్రయ్య, మన వూరి పాండవులు, రంగూన్ రౌడీ, త్రిశూలం, బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపారాయుడు, బావ బావమరిది, పల్నాటి పౌరుషం రుద్రమదేవి వంటి చిత్రాలు ప్రజాదరణ పొందాయి. ఎన్టీఆర్‌తో కలిసి 7 సినిమాలు చేశారు. ఏన్నార్‌తో 6, కృష్ణతో 21 సినిమాలు, శోభన్‌బాబుతో కలిసి 8 సినిమాల్లో నటించారు.‘అవేకళ్లు ”చిత్రంలో ప్రతి నాయకుడిగానూ నిరూపించుకున్నారు. 1977,1984 సంవత్సరంలో నంది అవార్డులు గెలుచుకున్నారు. 1986లోలో తాండ్ర పాపారాయుడు ”చిత్రానికి ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. 2006లో ఫిల్మ్‌ఫేర్ దక్షిణాధి జీవిత సాఫల్య పురస్కారం పొందారు. భక్త కన్నప్ప, బొబ్బిలి బ్రహ్మన్న చిత్రాలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.తెరపైు రెబల్‌స్టార్ ”తెరవెనక ‘మర్యాద రామన్న’.. సినిమాల్లోని పాత్రల్లో గంభీరంగా కనిపిస్తూ తెరపై ‘రెబల్ స్టార్’గా వెలుగొందిన కృష్ణంరాజు మనసు వెన్న. అతిధి మర్యాధల్లో ఆయనకు ఆయనే సాటి. తాను షూటింగ్‌లో పాల్గొన్నారంటే ఆసెట్‌లో ఉన్నవారందరికీ కృష్ణంరాజు ఇంటి నుంచే భోజనం వెళ్తుంది. తనటీమ్‌ను అంతబాగా చూసుకునేవారాయన. తీసుకెళ్లడమే కాదు ‘ఇక వద్దు సర్ ..చాలు ”అని అన్నా వినేవారు కాదట ..ప్రతి ఒక్కరూ కడుపునిండా తినేంత వరకు ఊరుకునే వారు కాదు. అందుకే ఆయన్ను కొందరు ‘మర్యాద రామన్న ”అని పిలుస్తుంటారని ..కృష్ణంరాజు వారసుడు ప్రభాస్ సైతం ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నారని పలువురు సన్నిహితులు తెలుపుతున్నారు.

**మొయినాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు..**

సినీ నటుడు, కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు అంత్యక్రియలు మొయినాబాద్ కనకమామిడి ఫామ్ హౌస్‌లో అధికార లాంఛనాలతో నిర్వహించనున్నారు. తొలుత జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరపాలని కుటుంబసభ్యులు భావించారు. అనంతరం మొయినాబాద్‌లోని తమ ఫామ్ హౌస్‌లో కృష్ణంరాజు అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు కృష్ణంరాజు పార్థివదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. తెలిపారు.






కృష్ణంరాజు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిరంజీవి, మంత్రి కెటిఆర్, కృష్ణ, మోహన్‌బాబు తదితరులు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

# చిరంజీవి ప్రభృతుల నివాళులు

>> సేవలందించారని కొనియాడారు. కృష్ణంరాజు భౌతిక కాయానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన మరణం బిజెపికి,సమాజానికి సినిమా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. కృష్ణంరాజు మరణం తెలుగు వెండి తెరకు తీరని లోటని టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. రెబల్ స్టార్ మృతి పట్ల సిపిఐ సీనియర్ నేత నారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం తెలిపారు. కళామతల్లి సేవకు అంకితమైన రారాజుగా వారు అభివర్ణించారు.

**కృష్ణంరాజు మృతి సినీపరిశ్రమకు తీరని లోటు : సిఎం కెసిఆర్**

ప్రముఖ నటుడు,మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు మృతికి తెలంగాణ సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. తనయాభై ఏళ్ల సినీ ప్రస్థానంలో అనేక సినిమాల్లో కృష్ణంరాజు కథానాయకుడిగా నటించి విలక్షణ నటనాశైలితో రెబల్‌స్టార్‌గా పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. ఆయన మరణం తెలుగు సినీపరిశ్రమకు తీరని లోటు అని చెప్పారు. లోక్‌సభ సభ్యునిగా ,కేంద్రమంత్రిగానూ సేవలందించి కృష్ణంరాజు మృతి విచారకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

**మంచి తనానికి మారుపేరుగా నిలిచారు : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

‘కేంద్ర మాజీ మంత్రి ప్రముఖ చలనచిత్ర నటుడు ఉప్పలపాటు వెంకట కృష్ణంరాజు పరమపదించడం అత్యంత విచారకరం. మంచితానికి మారు పేరుగా అనేకమంది అభిమానాన్ని చూరగొన్న వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నా ”అని వెంకయ్య నాయుడు సంతాప ప్రకటన చేశారు.

**విలక్షణ నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు : చంద్రబాబు నాయుడు**

కృష్ణంరాజు మృతికి టిడిపి అదినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విలక్షణ నటనతో కృష్ణంరాజు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ..నటుడిగానే కాకుండా కేంద్రమంత్రిగానూ సేవలందించారని గుర్తుచేశారు.

**రెబల్ స్టార్‌కు నివాళి అర్పించిన మంత్రి కెటిఆర్,మంత్రి హరీష్‌రావు సంతాపం**

ప్రముఖ నటుడు రెబల్‌స్టార్ కృష్ణంరాజు మరణించారన్న వార్త దిగ్రాంతికి గురిచేసిందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ అన్నారు. ఈమేరకు కృష్ణంరాజు మృతదేహాన్ని సందర్శించిన ఆయన ఆయన కుటుంబసభ్యులకు,స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**కృష్ణంరాజు మనల్ని విడిచి వెళ్లడం బాధాకరం : కృష్ణ**

‘ఈరోజు కృష్ణంరాజు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం. 50 యేళ్ల స్నేహం మాది.‘ఎతేనే మనస్సు సినిమా ఆడిషన్స్‌కు తానూ వచ్చాడు. నేను ఆసినిమాతో తెరంగేట్రం చేసేత ఆయన ‘చిలకా గోరింక ”తో నటుడిగా మారాడు. నేను నటంచినో ‘నేనంటే నేనే ” సినిమాలో కృష్ణం రాజు విలన్‌గా నటించాడు. ఆతర్వాత ఎన్నో సినిమాల్లో కలిసి నటించాం. మాకాంబినేషన్‌లో వచ్చినో ఇంద్రభవనం ‘యుద్ధం” అడవి సింహాలు”తదితర సినిమాలన్నీ విజయవంతమయ్యాయి. ఆయన ఇంత త్వరగా విడిచి వెళ్ళడం చాలా బాధగా ఉంది. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి ” అని కృష్ణ అన్నారు.

**మాఅనుబంధం ఎంతో ఆత్మీయమైంది : చిరంజీవి**

‘కృష్ణం రాజుగారు ఇకలేరు అనే మాట ఎంతో విషాదకరం. మా ఊరి హీరో, చిత్రపరిశ్రమలో నాతొలిరోజుల నుంచి పెద్దన్నలా ఆప్యాయంగా ప్రోత్సహించిన కృష్ణంరాజుగారితో నాటి ‘మనవూరి పాండవులు ’దగ్గర్నుంచి నేటి వరకు నా అనుబంధం ఎంతో ఆత్మీయమైనది. ఆయన ‘రెబల్‌స్టార్”స్టార్ అసలైన నిర్వహిచనం. కేంద్ర మంత్రిగానూ ఎన్నో సేవలందించారు. ఆయన లేనిలోటు వ్యక్తిగతంగా నాకూ , సినీపరిశ్రమకూ, లక్షలాది మంది అభిమానులకు ఎప్పటికీ తీరనిది. ఆయన ఆత్మశాంతించాలని ప్రార్థిస్తున్నా..ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా”నని చిరంజీవి అన్నారు.

**తెలుగు చిత్రపరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయింది : బాలకృష్ణ**

‘సినీ నటుడు , కేంద్రమాజీ మంత్రి యు.వి కృష్ణంరాజు మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరనిలోటు. ఆయన మృతితో తెలుగు సినీపరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయింది. కృష్ణంరాజు గొప్పనటుడు, మానవతావాది, అజాతశత్రువు. సాంఘీక పౌరాణిక ,చారిత్రక పాత్రల పోషణలో సాటులేని మేటి. నటుడిగా ,నిర్మాతగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడ్డారు. అయిదున్నర దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులపై ఆయన చెరగని ముద్ర వేశారు. ఎంపిగా,కేంద్ర మంత్రిగా ఉమ్మడి ఎపిలో రాష్ట్రాభ్యున్నతికి కృషి చేశారు. కృష్ణంరాజు కుటుంబసభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా ”అని బాలకృష్ణ అన్నారు.

**నటుడిగా ,నిర్మాతగా, రాజకీయ నేతగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి : పవన్ కళ్యాణ్**

చలన చిత్రపరిశ్రమలో ప్రత్యేక పంథా కలిగిన నటుడు కృష్ణంరాజు అని ఆయన మరణ వార్త దిగ్రాంతికి గురి చేసిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. నటుడిగా, నిర్మాతగా రాజకీయ నేతగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి కృష్ణంరాజు అన్నారు.తమ కుటుంబంతోనూ స్నేహబంధాలు ఉన్నాయని .. మొగల్తూరు గ్రామ వాసులు కావడంతో ఆప్యాయంగా ఉండేవారన్నారు. ప్రజాజీవితంలో ఎంతో హుందాగా మెలిగారని ..ప్రజారాజ్యం పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ తరపున బరిలో నిలిచారన్నారు.

‘కృష్ణంరాజుగారి మరణవార్త కలచివేసింది...ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి ” -వెంకటేష్

‘కృష్ణంరాజు గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా ..ఆయన కుటుంబానికి నాప్రగాఢ సానుభూతి” -నాగార్జున

‘అద్భుతమైన ఓలెజెండ్‌ను కోల్పోవడం టాలీవుడ్‌కు తీరని లోటు. 50ఏళ్లకు పైగా ఎన్నో సేవలు అందించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆదేవున్ని ప్రార్థిస్తున్నా ..వారి కుటుంబ సభ్యులకు నాప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా ” -అల్లు అర్జున్

‘కృష్ణంరాజుగారి మృతి బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులకు నాప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి ” -జూనియర్ ఎన్టీఆర్

‘కృష్ణంరాజుగారు ఇక లేరన్న వార్త షాక్‌కు గురిచేసింది. నిజంగా నాకు చిత్ర పరిశ్రమ దుర్దినం ఆయన జీవితం, పనిచేసిన విధానం ,సినిమాకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తిండిపోతాయి. ప్రభాస్ ,ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా ” -హీరో మహేష్‌బాబు.

## వారం - వర్జ్యం

**12-9-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ

విదియ మ.12-46; ఉత్తరాభాద్ర ఉ.09-06

వర్జ్యం రా.09-03 ల 10-38

రా.కా.ఉ.7-30 - 9-00 వ

యమగండం ఉ.10-30 ల 12-00 వ

దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఓర్పు చాలా అవసరం. ఖర్చులధికం.

**వృషభం:** ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**మిథునం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**సింహం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**కన్య:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది.

**తుల:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా ఉండండి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 425342
2nd Prize Rs.7000/- 42205
3rd Prize Rs.3500/-
05602 10754 18798 23049 27086
27344 66591 83316 91225 97890
4th Prize Rs.200/-
0215 0236 2099 5543 6229 6343 7133
7547 7864 9361
5th Prize Rs.100/-
0064 2281 2812 3102 3176 3197 3325
3621 5742 6729
6th Prize Rs.50/-
0051 0966 2016 3668 6090 7590 8911
0068 0972 2162 3718 6102 7611 8955
0173 1070 2253 3807 6143 7716 9312
0178 1077 2258 3810 6254 7786 9365
0193 1124 2297 3941 6272 7912 9424
0246 1175 2505 4017 6405 7976 9448
0287 1297 2507 4040 6674 7999 9525
0402 1338 2701 4275 6747 8016 9575
0448 1490 2780 4600 6764 8081 9711
0520 1620 2924 4741 6770 8313 9759
0586 1625 3063 4964 7040 8376
0660 1671 3073 5448 7188 8394
0762 1806 3080 5662 7198 8592
0868 1939 3107 5842 7287 8748
0932 1951 3137 6088 7528 8757

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 652975
2nd Prize Rs.7000/- 83532
3rd Prize Rs.3500/-
14962 28961 30549 31015 38091
41617 56569 86197 88233 91509
4th Prize Rs.200/-
0195 0538 1201 3485 3825 4386 7219
7905 7926 9379
5th Prize Rs.100/-
0409 0929 1158 1760 5566 5785 6450
6541 7811 9181
6th Prize Rs.50/-
0269 1149 2919 4860 5873 7155 8577
0400 1400 3041 4868 5952 7184 8651
0412 1409 3101 4987 6113 7404 8680
0456 1613 3131 5039 6117 7420 9260
0616 1639 3190 5135 6128 7601 9373
0661 1800 3209 5173 6148 7634 9511
0682 1978 3237 5270 6189 7784 9618
0684 2017 3475 5311 6296 8115 9654
0701 2500 3548 5358 6300 8134 9798
0714 2504 3583 5374 6302 8199 9835
0728 2555 3943 5384 6339 8324
0878 2609 3969 5437 6382 8331
0955 2781 3987 5684 6719 8380
1002 2796 4577 5755 7054 8423
1021 2899 4678 5855 7112 8531

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:11/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 359729
2nd Prize Rs.7000/- 23218
3rd Prize Rs.3500/-
10927 18696 26661 31859 38411
46725 52132 64387 65777 89267
4th Prize Rs.200/-
1226 1310 1379 1453 1525 2317 4349
4806 4901 6453
5th Prize Rs.100/-
0482 5437 6001 6187 6936 7022 8286
8563 9148 9970
6th Prize Rs.50/-
0128 1028 2395 4480 5815 7676 9070
0215 1087 2591 4503 5889 8190 9145
0233 1225 2735 4547 6115 8235 9363
0259 1276 2801 4580 6241 8265 9622
0339 1567 3216 4637 6351 8345 9690
0414 1601 3612 4644 6514 8598 9707
0524 1706 3623 4717 6529 8620 9714
0543 1714 3663 4763 6537 8667 9755
0595 1811 3672 5344 6695 8695 9934
0633 2034 3759 5370 6741 8770 9940
0638 2064 3784 5380 6943 8808
0687 2149 3858 5432 7344 8847
0832 2187 3977 5474 7393 8866
1014 2290 4269 5562 7479 8905
1023 2321 4400 5695 7481 8921

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 285168
2nd Prize Rs.7000/- 32332
3rd Prize Rs.3500/-
21299 42216 47364 56296 61490
63245 66327 69938 75900 77092
4th Prize Rs.200/-
0847 0949 2010 3395 3846 4205 4915
8511 9017 9971
5th Prize Rs.100/-
1074 1543 2326 2353 4263 5093 5830
5914 8553 9419
6th Prize Rs.50/-
0087 1366 3285 4396 5160 6753 8619
0202 1389 3397 4459 5240 7126 8752
0203 1415 3439 4523 5265 7164 8784
0293 1507 3446 4654 5273 7237 9041
0346 1646 3456 4714 5311 7420 9310
0414 1745 3550 4777 5365 7465 9314
0573 1812 3648 4830 5540 7853 9539
0657 1957 3671 4854 5568 7952 9721
0895 1970 3708 4867 5739 8057 9804
0910 2020 3909 4907 6036 8074 9916
0911 2281 4016 4954 6113 8178
0923 2319 4098 4960 6299 8405
0954 2764 4120 4998 6349 8504
1236 3058 4142 5105 6664 8578
1358 3076 4342 5115 6742 8590

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 298337
2nd Prize Rs.7000/- 56962
3rd Prize Rs.3500/-
12739 16364 24758 45363 68516
73291 92630 94234 94343 96189
4th Prize Rs.200/-
0881 1981 2202 4118 6802 6976 7961
8429 8659 8811
5th Prize Rs.100/-
0028 0374 0572 2544 4919 6417 7033
7499 7850 9653
6th Prize Rs.50/-
0221 1884 3311 5041 6286 8063 9277
0433 2046 3593 5087 6291 8112 9315
0495 2292 3729 5136 6441 8165 9766
0775 2396 3748 5269 6643 8282 9785
0959 2423 3806 5282 6778 8329 9800
1163 2508 3960 5530 6820 8462 9867
1170 2645 3992 5545 7203 8484 9872
1207 2664 4019 5632 7394 8677 9906
1227 2703 4172 5682 7482 8782 9938
1239 2943 4473 5795 7627 8899 9969
1269 3064 4476 6062 7660 8930
1302 3225 4538 6077 7672 9014
1703 3277 4649 6142 7839 9131
1751 3285 4732 6206 7911 9135
1864 3303 4807 6233 7913 9268

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 147593
2nd Prize Rs.7000/- 57872
3rd Prize Rs.3500/-
13558 15755 18591 33591 41023
63863 65822 81858 94401 96053
4th Prize Rs.200/-
1215 1383 2384 2863 4495 5464 6120
6934 7302 9616
5th Prize Rs.100/-
1263 1634 1718 3056 3940 4193 7411
8186 9468 9944
6th Prize Rs.50/-
0069 1336 2581 4072 6105 7492 8952
0078 1342 2651 4248 6128 7531 8967
0136 1355 2728 4407 6139 7562 9003
0285 1467 2853 4424 6433 7602 9183
0363 1664 2885 4822 6443 7690 9218
0380 1747 2954 4902 6540 7769 9336
0466 1811 2997 4956 6562 7803 9400
0556 1863 3482 5029 6564 7947 9461
0791 2013 3703 5252 6626 8066 9545
0865 2104 3755 5430 7105 8106 9744
0869 2234 3769 5643 7143 8261
1033 2256 3789 5797 7160 8293
1190 2333 3792 5809 7305 8470
1193 2476 3948 5997 7408 8644
1248 2527 3994 6055 7427 8941

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 219677
2nd Prize Rs.7000/- 07994
3rd Prize Rs.3500/-
00428 04474 06755 11761 14773
38208 47054 61550 64178 88544
4th Prize Rs.200/-
0819 0863 2210 3036 3764 6735 8099
8854 9026 9660
5th Prize Rs.100/-
2611 2768 3647 4905 5196 7922 7993
8844 9684 9857
6th Prize Rs.50/-
0056 1773 3879 5639 6822 8043 9212
0294 1792 4023 5708 6929 8086 9265
0530 2213 4464 5718 6930 8199 9329
0635 2273 4604 5721 6991 8216 9330
0706 2709 4631 5739 7193 8441 9375
0983 2773 4637 5892 7209 8449 9579
1136 2967 4725 6037 7310 8617 9800
1137 3013 4803 6040 7313 8718 9802
1412 3194 4817 6109 7505 8855 9865
1539 3274 5010 6500 7622 8871 9872
1651 3319 5147 6508 7664 8893
1664 3519 5179 6576 7686 9016
1739 3620 5470 6622 7875 9121
1746 3655 5532 6705 7937 9137
1748 3877 5596 6796 8011 9139

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 786452
2nd Prize Rs.7000/- 37448
3rd Prize Rs.3500/-
10508 11330 26141 27423 37447
38755 45522 60824 86777 97513
4th Prize Rs.200/-
0009 1401 1706 1786 2892 3053 5538
5748 5868 9351
5th Prize Rs.100/-
1219 1517 4107 4185 5342 6811 7300
7939 8927 9769
6th Prize Rs.50/-
0101 1871 3017 4873 6462 7957 9282
0154 1932 3184 4906 6706 8192 9289
0748 2179 3234 5139 6722 8235 9408
0862 2213 3282 5154 7084 8236 9415
0889 2215 3552 5248 7121 8329 9471
1085 2396 3607 5488 7164 8456 9525
1105 2425 3622 5559 7167 8604 9623
1131 2433 3993 5612 7170 8817 9673
1170 2469 4073 5798 7319 8852 9742
1185 2584 4164 6162 7367 8900 9949
1230 2690 4261 6215 7396 8903
1394 2755 4418 6231 7455 8997
1564 2785 4558 6233 7492 9083
1635 2846 4788 6256 7656 9173
1834 2959 4830 6377 7754 9183

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 879760
2nd Prize Rs.7000/- 67283
3rd Prize Rs.3500/-
06597 11903 13239 16108 16853
32037 57423 75976 79855 82724
4th Prize Rs.200/-
1391 1760 1895 3337 4247 5589 7520
7758 7763 7964
5th Prize Rs.100/-
0244 1125 3000 5486 5747 8462 9050
9319 9567 9775
6th Prize Rs.50/-
0112 0953 3286 3989 6110 7556 9327
0142 1243 3357 4041 6131 7572 9450
0159 1324 3358 4220 6245 7712 9478
0277 1504 3388 4334 6587 7798 9538
0313 1543 3477 4404 6651 7819 9551
0409 1779 3493 4652 6676 8083 9614
0583 2576 3524 4667 6689 8255 9719
0632 2605 3584 4698 6754 8262 9900
0635 2640 3589 4733 6894 8391 9913
0650 2771 3631 4781 6940 8445 9935
0722 2929 3684 4798 7062 8514
0779 3040 3690 4976 7127 9121
0894 3104 3771 5573 7133 9128
0935 3117 3787 5957 7386 9160
0945 3242 3842 6070 7482 9264

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 132425
2nd Prize Rs.7000/- 43471
3rd Prize Rs.3500/-
01515 03430 07591 24597 28803
46789 50637 58012 70080 89967
4th Prize Rs.200/-
0142 0659 0843 2200 2727 7202 7467
7582 7758 8474
5th Prize Rs.100/-
1112 3458 3631 4453 5454 6527 6589
7011 8922 9779
6th Prize Rs.50/-
0108 1176 2834 4138 6232 7365 8811
0124 1185 2866 4431 6286 7522 8893
0317 1220 2946 4459 6572 7547 9063
0352 1241 2979 4535 6618 7619 9286
0462 1316 3193 4554 6681 7674 9333
0472 1378 3288 4619 6762 7701 9525
0641 1408 3427 4685 6792 7732 9722
0792 1417 3463 4759 6864 7770 9727
0807 1863 3467 4761 6890 7872 9851
0918 2085 3485 4923 6949 7935 9971
0919 2179 3629 4926 7070 8210
0921 2209 3636 5496 7216 8622
0971 2322 3653 5705 7226 8632
1039 2703 3768 5928 7307 8659
1161 2742 3997 6213 7355 8773

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 697631
2nd Prize Rs.7000/- 29705
3rd Prize Rs.3500/-
18777 29454 31260 42416 53560
64666 75454 86209 86981 97448
4th Prize Rs.200/-
1014 1404 1956 3683 4630 6597 7330
7936 8193 9647
5th Prize Rs.100/-
2652 3806 4935 5843 6514 7912 8163
8415 8490 9973
6th Prize Rs.50/-
0062 1595 2941 4569 5902 7611 8871
0170 1631 2962 4717 6023 7707 9039
0295 1764 3086 4763 6199 7765 9137
0296 1821 3112 4828 6382 7907 9427
0370 1864 3138 4921 6395 8042 9483
0393 2021 3158 4951 6476 8062 9627
0497 2281 3250 4992 6508 8121 9657
0635 2284 3850 5056 6531 8195 9856
1020 2365 3888 5074 6562 8257 9928
1127 2435 3902 5144 6647 8264 9999
1257 2441 4003 5224 7091 8435
1343 2590 4143 5333 7280 8548
1385 2612 4176 5347 7375 8697
1506 2641 4361 5366 7451 8716
1553 2770 4527 5379 7557 8816

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 863620
2nd Prize Rs.7000/- 96539
3rd Prize Rs.3500/-
17483 28226 28754 39462 41445
52721 63886 74659 85148 85938
4th Prize Rs.200/-
0072 1298 1428 3039 4276 4647 5382
8820 9268 9279
5th Prize Rs.100/-
0105 0375 0608 0616 2247 2327 2455
5194 6901 7179
6th Prize Rs.50/-
0027 1155 2482 4327 6333 7380 8721
0034 1284 2528 4472 6363 7388 8831
0133 1293 2558 4614 6445 7413 8944
0189 1325 2653 4627 6567 7475 8963
0443 1400 2862 4747 6579 7487 8999
0493 1476 3259 5247 6658 7529 9016
0528 1484 3324 5369 6745 7574 9189
0597 1500 3402 5644 6758 7597 9689
0653 1508 3719 5870 6877 7745 9710
0766 1533 3737 6127 7033 7804 9923
0922 1560 3944 6170 7130 7855
0957 1624 4096 6221 7190 7955
0994 1885 4139 6224 7268 8162
1014 2023 4183 6244 7271 8466
1050 2196 4200 6305 7367 8619



ఆదివారం ప్రగతిభవన్‌లో కుమారస్వామికి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు

# దేశాన్ని కాపాడుకుంటాం

>> మాదిరిగానే రైతు లకు ఇస్తున్న నిరంతర విద్యుత్ ప్రోత్సాహకాలు,అమలు చేస్తున్న రైతుబంధు,రైతు బీమా,రైతు రుణాల మాఫీ, సహా వ్యవసాయ అభివృద్ధి పథకాలన్నింటినీ దేశ వ్యాప్తంగా అమలు చేయవచ్చన సిఎం కెసిఆర్ వివరించారు. త్వరలో సిఎం కెసిఆర్ స్థాపించబోయే జాతీయ పార్టీ అజెండాపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది.దేశ చరిత్రనే వక్రీకరిస్తూ కొనసాగుతున్న బిజెపి విధ్వంసకర రాజకీయ ఎత్తుగడలను తుత్తునియలు చేయని పక్షంలో దేశంలో రాజకీయ,పాలనా సంక్షోభం తప్పదనే విషయాన్ని వారు తమ చర్చలో గుర్తించారు. కులాలకు,మతాలకు, ప్రాంతాలకు అతీతంగా సకల వర్గాలను కలుపుకపోతూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించే ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మౌలిక సమస్యలను గాలికొదిలి,భావోద్వేగాలతో పబ్బం గడుపుకొనే బిజెపి పాలనకు చరమగీతం పాడాలని,అందుకు రాబోయే సార్వత్రిక ఎన్నికలనే వేదికగా మలచుకోవాలని వారు ఏకాభిప్రాయానికి వచ్చారు.

**కెసిఆర్ కేంద్రంగా దేశ రాజకీయాల్లో చర్చ**

దేశ రాజకీయాల్లో 75 సంవత్సరాలపాటుగా సాగుతున్న మూస రాజకీయాలకు దేశ ప్రజలు విసుగెత్తిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయని,వర్తమాన సమాజిక,ఆర్థిక పరిస్థితులకు సరిపే చైతన్యవంతమైన పాలన అవసరం ఉన్నదనే క్షేత్ర స్థాయి ఫీడ్ బ్యాక్ గురించి వారిద్దరూ చర్చించారు. తెలంగాణ ఉద్యమం ప్రాంభించడానికి ముందు సాగిన అభిప్రాయ సేకరణ మాదిరిగానే ఇప్పటికే మేధావులు,ఆర్థికవేత్తలు,వివిధ రంగాల నిపుణులతో సుదీర్ఘంగా చర్చలు కొనసాగించి,ప్రత్యామ్నాయ జాతీయ అజెండాపై ఏకాభిప్రాయాన్ని సాధించగలిగామని త్వరలోనే జాతీయ పార్టీ ఏర్పాటు,విధివిధానాల రూపకల్పన జరుగుతుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. కాగా, దాదాపు మూడు గంటలకు పైగా సాగిన సమావేశంలోని చర్చలు అర్థవంతంగా ముగిసాయి.

# కెసిఆర్ జాతీయ పార్టీకి మద్దతు ఇస్తాం

>> అందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కుమారస్వామి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆదివారం మధ్యాహ్నం ప్రగతి భవన్‌లో ప్రగతి భవన్‌కు చేరుకున్న కుమారస్వామికి సిఎం కెసిఆర్ స్వయంగా ఎదురెల్లి సాదరంగా స్వాగతం పలికి తన వెంట తోడ్కొని వెళ్లారు. సిఎం కెసిఆర్,త్వరలోనే జాతీయ పార్టీని ప్రకటించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనున్నారనే వార్తలను కుమారస్వామి స్వాగతించారు. వర్తమాన జాతీయ రాజకీయాల్లో,దేశ పాలనలో ప్రత్యామ్నాయ శూన్యత నెలకొన్న నేపథ్యంలో సిఎం కెసిఆర్ వంటి సీనియర్ లీడర్ ఆవశ్యకత దేశానికి అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భేటీ సందర్భంగా సిఎం కెసిఆర్‌తో కుమారస్వామి సుదీర్ఘంగా చర్చించారు.

**దేశానికి తెలంగాణ మోడల్ అవసరం..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన 8 ఏండ్ల స్వల్పకాలంలోనే తెలంగాణ సాధించిన అభివృద్ధిని చూసి, దేశమంతా చర్చిస్తున్నదని,తమకూ ఈ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నదని ఈ సందర్భంగా కుమారస్వామి సిఎం కెసిఆర్‌కు అభినందనలు తెలిపారు. దేశ వ్యాప్తంగా పోల్చి చూస్తే,తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, సాగునీరు, వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు, తదితర పథకాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చను ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌తో కుమారస్వామి పంచుకున్నారు. తెలంగాణ మోడల్ దేశ వ్యాప్తంగా అనతి కాలంలోనే ప్రశంసలు అందుకోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఆయన దేశానికి తెలంగాణ మోడల్ అవసరమున్నదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్‌తో కుమారస్వామి చర్చల సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి,మాజీ స్పీకర్,మాజీ స్పీకర్ ఎస్.మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి,బాల్క సుమన్,ఎస్.రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 88

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు11:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 88 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,941పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7938మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74, 89,385 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30, 956 మంది కోలుకోగా (99.40శాతం) ఆదివారం 102 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య 874కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 56క పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# సంజయ్ పాదయాత్ర

>> ఈనెల 12వ తేది సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చిత్తారమ్మ ఆలయం వద్ద 10.30గంటలకు పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభం అవుతుంది. ఉదయం 11గంటలకు ఆలయం సమీపంలో రాంలీల మైదానంలో బహిరంగసభను నిర్వహించి ప్రారంభించనున్నారు. ఈ సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్ పాల్గొననున్నారు. 4వ విడతతో మొత్తం 48 అసెంబ్లీ నియోజకవర్గాలలో పాదయాత్ర పూర్తికానుంది.

# మళ్లీ అసెంబ్లీ

>> బిల్లును ఆర్థిక,వైద్యారోగ్య శాఖల మంత్రి హరీష్‌రావు సభలో ప్రవేశపెట్టనున్నారు. అటవీ విశ్వవిద్యాలయం బిల్లును అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,విశ్వవిద్యాలయ సాధారణ నియామకాల బిల్లును మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ రాష్ట్ర వాహన పన్నుల సవరణ బిల్లును మంత్రి పువ్వాడ అజయ్,నిజామాబాద్ ఇండస్ట్రీయల్ ఏరియా లీజ్ సవరణ బిల్లును మంత్రి కెటిఆర్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అనంతరం సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ 21వ వార్షిక నివేదికను మంత్రి జగదీశ్‌రెడ్డి సభకు సమర్పించనున్నారు. తెలంగాణ సమగ్ర శిక్షణ ఆడిట్ రిపోర్ట్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డి సభలో ప్రవేశపెట్టనున్నారు. ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ వార్షిక నివేదికను విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి టేబుల్ చేస్తారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండల నిబంధనల సవరణ పత్రాన్ని కూడా మంత్రి జగదీశ్‌రెడ్డినే సభలో ప్రవేశపెట్టనున్నారు.

# అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత

● వారి కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



అటవీ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అటవీ పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవటం మన బాధ్యతని, వారి కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని అటవీ పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్ పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో ఆదివారం జరిగిన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఆయన పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలుపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులను కాపాడే అటవీశాఖ సిబ్బంది కనపరిచిన త్యాగాలను విలువ కట్టలేమని, అమర వీరుల త్యాగాలు చాలా గొప్పవని తెలిపారు. రాష్ట్రంలో 1984 నుంచి ఇంతవరకు 21 మంది అటవీ అధికారులు ధైర్యసాహసాలతో, అంకితభావంతో పనిచేస్తూ అటవీ సంపదను రక్షించడంలో తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారని ఆయన తెలియ జేశారు. అటవీ సంసరక్షణ కోసం ప్రభుత్వం అనేకచర్యలు తీసుకున్నదని, అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని, అమర వీరులకు అటవీ శాఖ తరుపున నివాళులు అర్పిస్తున్నామని ఆయన ప్రకటించారు.

**పని తీరును వివరించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

రాష్ట్రంలోని అటవీ శాఖను మరింత బలోపేతం చేయటానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఉద్యోగ, సిబ్బంది నియామకాలను భర్తీ చేస్తున్నదని, ఈ యేడాది 92 ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, 14 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల ఉద్యోగాల నియామకాలకు అనుమతి ఇచ్చిందని, అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి 2,173 వాహనాలు కూడ అందజేసిందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడించారు. జంగిల్ బచావో- జంగిల్ బడావో నినాదం ద్వారా అడవుల రక్షణతో పాటు క్షీణించిన అడవుల పునరుజ్జీవనం కోసం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. అటవీ శాఖ అధికారులు 20210-22 సంవత్సరంలో అటవీ రక్షణలో భాగంగా 11,669 కేసులు నమోదు చేసి 1407 కోట్ల జరిమానాలో విధించారని, 7.31 కోట్ల రూపాయలు విలువచేసే కలపను స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలియ జేశారు. 1634 వాహనాలను సీజ్ చేశారని, 1,133 అటవీ ఆక్రమణ కేసులు నమోదు చేశారని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలలో 12,769 నర్సరీలు, మున్సిపాలిటీలలో 1002 నర్సరీలు ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు. దేశంలో, రాష్ట్రంలో అడవుల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన ఆ ధన్యజీవులను పేరు పేరున స్మరించుకుంటూ వారి ప్రాణ త్యాగాలకు జోహార్లు అర్పిస్తున్నానని ఆయన తెలిపారు. అటవీ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు.



బాగ్దాద్‌కు విమానా సర్వీసులు ప్రారంభిస్తున్న ప్రతినిధులు

## హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బాగ్దాద్‌కు విమాన సర్వీసులు ప్రారంభం

విమాన సర్వీసు ప్రారంభించిన ఫ్లై బాగ్దాద్

**శంషాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి బాగ్దాద్‌కు మొదటి డైరెక్ట్ ఫ్లైట్ సర్వీస్ ప్రారంభమైంది. ఫ్లై బాగ్దాద్ తొలిఫ్లైట్ ఐ ఎఫ్ 462 హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఆదివారం మధ్యాహ్నం 3:17 గంటలకు బయలుదేరి వెళ్లింది. హైదరాబాద్- బాగ్దాద్‌ల మధ్య ఈ విమానసర్వీసు వారానికి రెండుసార్లు ఆదివారం, మంగళవాం నడుస్తుంది. ఫ్లై బాగ్దాద్ ఫ్లైట్ ఐఎఫ్ 461 మంగళవారం 9: 55గంటలకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఐఎఫ్ 462 అదేరోజు శంషాబాద్ నుండి 10:55 గంటలకు బయలుదేరుతుంది. ఆదివారం విమానం ఐఎఫ్ 461 11:55 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని 12 : 55 గంటలకు తిరిగి బయలుదేరుతుంది. హైదరాబాద్‌లో మెడికల్ టూరిజానికి పెరుగుతున్న డిమాండ్‌కు బాగ్దాన్ విమాన సర్వీసు నిదర్శనం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం ఇరాక్ నుండి భారతదేశాన్ని సందర్శించే వైద్య పర్యాటకుల సంఖ్య 10శాతం పైగా ఉంది ఇది క్రమంగా పెరుగుతోంది. హెల్త్‌కేర్ రాజధానిగా అంతర్జాతీయ పర్యాటకులకు హైదరాబాద్ చాలా ప్రాముఖ్యత పొందింది. తక్కువ ఖర్చుతో ప్రపంచస్థాయి వైద్య సదు పాయాలతో, హైదరాబాద్ దేశంలోనే మెడికల్ టూరిజానికి ఊతమిస్తోంది. పెరుగుతున్న డిమాండ్ కారణంగా హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇటీవల హైదరాబాద్ డాకా విమాన సర్వీసు ప్రారంభమైంది. ఈ దిశగా బాగ్దాద్ సర్వీసు రెండోది. ఇరాక్ రాజధాని నగరాలైన బాగ్దాద్, కర్బలాలలకు చారిత్రక, మతపరమైన ప్రాముఖ్యత ఉంది. ప్రతి యేడాదీ వేలాది మంది భారతీయులు బాగ్దాద్, కర్బలాకు ప్రయాణిస్తుంటారు. పవిత్ర నగరం కర్బలా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటి, ఇది బాగ్దాద్ సమీపంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిది ముస్లింలు సంవత్సరానికి రెండు సార్లు ఈ ప్రదేశాన్ని సందర్శిస్తారు. ఇరాక్‌లోని ఇతర ముఖ్యప్రదేశాలు బాగ్దాద్‌లోని అబ్దుల్ ఖాదిర్ గిలానీ మరియు నజాఫ్‌లోని ఇమామ్ అలీ యొక్క పుణ్యక్షేత్రాలు, టైగ్రిస్ నదిపై ఉన్న బాబిలోనియా శిధిలాలను కూడా భారతీయులు సందర్శిస్తారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్ తదితరులు

## ఎబివిపి పాదయాత్ర, జెండా ఆవిష్కరణలను విజయవంతం చేయాలి

ఎబివిపి తెలంగాణ కమిటీ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభావార్త:** నైజాం విముక్త తెలంగాణ స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా చేపట్టిన పాదయాత్ర, రాష్ట్ర వ్యాప్త జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) తెలంగాణ కమిటీ పిలుపు నిచ్చింది. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, జాతీయ కార్యవర్గసభ్యులు వీరమల్ల శ్రీశైలం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట పటిమ, మొక్కవోని ధైర్యం, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ దూరదృష్టి, ధృడ సంకల్పంతో 1948 సెప్టెంబర్ 7న హైదరాబాద్ సంస్థానం నిజాం కబంధ హస్తాల నుంచి విముక్తి పొందడంతో ఈ ప్రాంత ప్రజలు స్వేచ్ఛావాయులు పీల్చుకున్నారన్నారు. వారి వీరోచిత పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా రజాకార్ల అకృత్యాలకు సజీవ సాక్షాలైన మెదక్ జిల్లా నిజాంపేట నుంచి వీరభైరాన్‌పల్లి వరకు, జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుంచి పరకాల అమరధామం వరకు, ఇందూరు ఖిల్లా నుంచి నిర్మల్ వెయ్యి ఉరిలమర్రి వరకు, పాలమూరు కేంద్రం నుంచి అప్పంపల్లి వరకు నేటినుంచి ఎబివిపి ఆధ్వర్యంలో పాదయాత్ర జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలల్లో విద్యార్థులను, యువతను భాగస్వాములను చేస్తూ స్వాబి .మానం, దేశభక్తి ప్రజ్వరిల్లే విధంగా జాతీయజెండా ఆవిష్కరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీకాంత్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# 17న బంజారాభవన్‌ను ప్రారంభించనున్న సిఎం

● ప్రారంభ ఏర్పాట్లపై మంత్రి శ్రీనివాసగౌడ్ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభావార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా ఏర్పాట్లు, సభ నిర్వహణపై మంత్రి శ్రీనివాసగౌడ్ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మంత్రులు సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో బిఆర్కే భవన్‌లో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ నెల 17న జరిగే కార్యక్రమం సందర్భంగా బంజారాహిల్స్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బంజారాభవన్, ఆదివాసీ భవన్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా నుంచి డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా ఎన్టీఆర్ స్టేడియం వరకు జరుగనున్న జాతీయ సమైక్యతా ర్యాలీ ఏర్పాట్లు, అనంతరం జరిగే బహిరంగ సభకు జన సమీకరణ, వివిధ జిల్లాల నుంచి గిరిజన సోదరుల జనసమీకరణ, బహిరంగ సభ వద్ద పార్కింగ్ సౌకర్యం, కళాకారుల తరలింపు, సభ నిర్వహణ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, ప్రముఖ సినీనటుడు కృష్ణంరాజు మృతి పట్ల మంత్రి తీవ్రసంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం సినీపరిశ్రమకు, రాజకీయ రంగానికి తీరని లోటన్నారు. విభిన్న పాత్రల ద్వారా తెలుగు చిత్ర సీమలో రెబల్‌స్టార్‌గా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారని వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## చలో అసెంబ్లీకి బయల్దేరిన టిజెఎస్‌వి నేతల అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా టీజేఎస్ విద్యార్థి విభాగం పిలుపు మేరకు హైదరాబాద్‌కు తరలివస్తున్న విద్యార్థి, యువజన సమితి నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు టీజేఎస్ విద్యార్థి, యువజన సంఘాలు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి కొత్తగూడెం, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల నుంచి బయల్దేరిన నాయకులకు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబు మహాజన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని బీసీ గురుకుల పాఠశాలలో సాయిరాజ్ అనే విద్యార్థి పాము కాటుతో మరణించాడని తెలిపారు. ఇంత జరిగినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం నియంత పాలనకు నిదర్శనమని విమర్శించారు. వెంటనే చలో అసెంబ్లీకి బయల్దేరిన అరెస్టు చేసిన నాయకులను విడుదల చేసిన టీజేఎస్ యువజన, విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కోటి బతుకమ్మ చీరెలు పంపిణీకి సిద్ధం

30 రంగులు.. 240 డిజైన్లు..
800 కలర్ కాంబినేషన్

బతుకమ్మ పండగ
తెలంగాణ ఆడబిడ్డల వారసత్వ సంపద

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభావార్త:** తెలంగాణ ప్రాంతంలో జరిగే బతుకమ్మ పండగ ఉత్సవాలు ప్రపంచ చిత్ర పటంలో మన తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచాయి. మహిళా సోదరీమణుల సంతృప్తి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి యేడాది కోట్ల వ్యయం ఉన్నప్పటికీ ఈ ఉత్సవాలను ఘనంగా జరిపిస్తున్నారు. రంగురంగుల వన్నెలల్లో కలర్ ఫుల్ రంగులతో సిరిసిల్లా, పోచంపల్లి, గద్వాల్ తదితర ప్రాంతాల్లో నేతలన్నలతో నేయించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో మహిళా సోదరీమణులకు భారీగా పంపిణీ చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా బతుకమ్మ చీరలు భారీగా పంపిణీ చేయాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.

ఈ యేడాది రూ.340 కోట్ల వ్యయంతో బతుకమ్మ చీరలు నేయిస్తున్నారు. 240 పైచిలుకు వెరైటీ డిజైనర్‌లతో చీరలు తయారు చేసి పంపిణీకి సిద్ధం చేశారు. ఒక కోటి 18లక్షల చీరెలు మహిళా సోదరీమణలకు పంపిణీ చేయడానికి టెస్కో, తెలంగాణ హాండ్‌లూం శాఖ సన్నాహాలు చేస్తుంది. ఈ సంవత్సరం బతుకమ్మ చీరలు వెండి, బంగారు జరి అంచులతో తయారు చేయించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకాంక్ష మేరకు ప్రభుత్వం, రాష్ట్ర ఆవరణ తరువాత ప్రతి బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఆడ బిడ్డలకు రంగురంగుల డిజైన్లతో చీరలు పంపిణీ చేయిస్తున్నారు. త్వరలోనే వీటిని పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకై రేపు చలో అసెంబ్లీ

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు(మంగళవారం) చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ నిర్ణయించింది. ఆదివారం జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సభ్యులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్‌కుమార్, ముత్యాల రవీందర్, రఘుశంకర్‌రెడ్డి, టి లింగారెడ్డి, షౌకత్ అలీ, డి సైదు లు, జాదవ్ వెంకట్రావ్, బి కొండయ్య, మసూద్ అహ్మద్ తెలిపారు. ఉపా ధ్యాయుల బదలీలు, పదోన్నతులకు వెంటనే షెడ్యూల్ జారీ చేయాలన్నారు. జీవో నంబర్ 317 మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని.. 13 జిల్లాల స్పౌజ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. పాఠశాలల్లో విద్యావలంటీర్లను, పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని.. ఈ పరిస్థితుల్లో సమస్యల పరిష్కారం కోసం చలోఅసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



## కళామందిర్ కొత్త షోరూమ్ ప్యాట్నీ సెంటర్‌లో ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** కళామందిర్ హైదరాబాద్‌లోని ప్యాట్నీ సెంటర్‌లో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ కొత్త షోరూమ్‌ను ఆదివారం హీరోయిన్ కేతికాశర్మ రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళామందిర్ షోరూమ్‌ల డైరెక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ 17 ఏళ్ల నాటి చీరలకు బ్రాండ్‌గా నిలిచిన కళామందిర్ ప్యాటీ సెంటర్‌లో ప్రారంభించిన షోరూమ్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 47వ షోరూమ్‌కు విస్తరించినట్లయ్యిందన్నారు. ఈ నూతన షోరూమ్‌లో పట్టు చీరలు, చేనేత చీరలు వంటి ప్రసిద్ధి గాంచిన వస్త్రాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే డిజైనర్ చీరలు, బనారస్, గద్వాల్, ఇకత్, కోట, పటోలా, పైదాని, కాంచీవరం, పైట్నీలు, పటోలాలు, గ్రామాలు మొదలైన వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని చెప్పారు. చాలా సరసమైన ధరల్లో ఉత్తమమైన చీరలను హైదరాబాద్ మహిళలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల పేర్లు సూచించినట్లుగా కళామందిర్ అనేది స్త్రీలకు చీరల దేవాలయంగా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన డిజైనర్ చీరలతో కళామందిర్ మహిళలకు స్వర్గంగా కనిపించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. స్త్రీలను దేవతలతో సమానంగా చూడటం మన సంస్కృతికి నిదర్శనమని, ఈ కళామందిర్ షోరూమ్, అందులోని వస్త్రాలను వారికే అంకితమిస్తున్నట్ల ప్రకటించారు. ప్రతిభావంతులైన నేత కార్మికులు నేసిన చీరలు, ఇతర డిజైనర్ బ్రాండ్‌లకు భిన్నంగా ఉంటాయని వివరించారు. షోరూమ్‌లో చీరలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచినట్లు కళామందిర్ షోరూమ్‌ల డైరెక్టర్ కళ్యాణ్ తెలియచేశారు.

# ఎపి విద్యుత్ బకాయిలపై కోర్టుకు టిఎస్ ట్రాన్స్‌కో

రూ.1,730 కోట్లు చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు 6,756.92 కోట్ల రూపాయలను నెల రోజుల లోగా చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ ట్రాన్స్‌కో హైకోర్టును ఆశ్రయించింది. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో నుండి విద్యుత్ బకాయిలు నిమిత్తం తమకు 1,730 కోట్ల రూపాయలు రావాల్సి ఉందని, వాటిని చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని ట్రాన్స్‌కో జెఎండి శ్రీనివాసరావు కోర్టులో రిట్ దాఖలు చేశారు. అసలు 1,267 రూపాయలు, దానికి వడ్డీ కింద మరో 463 కోట్ల రూపాయలు మొత్తం 1,730 కోట్ల రూపాయలు తమకు చెల్లించాల్సి ఉందని రిట్ పిటీషన్‌లో పేర్కొన్నారు. ఉద్యోగుల ట్రస్టుకు చెందిన పి అండ్ జి, పీఎఫ్, ఈఎల్, గ్రాట్యూటీ వంటి బకాయిలు 674 కోట్ల రూపాయలు, దానిపై వడ్డీ 38 కోట్ల రూపాయలు చెల్లించాలని ట్రాన్స్‌కో స్టాండింగ్ కౌన్సిల్ తెలిపారు. ట్రాన్స్‌మిషన్ అండ్ ఎస్ఎల్‌డిసి చార్జీలుగా 105 కోట్ల రూపాయలు, దానికి వడ్డీ 85 కోట్ల రూపాయలు, డిస్కంల బాండ్ల నిమిత్తం అసలు 359 కోట్ల రూపాయలు, దానికి వడ్డీ 253 కోట్ల రూపాయలు, ఐసిడిఎస్, డెబిట్ సర్వీసింగ్ తదితర వాటి కింద అసలు 128 కోట్ల రూపాయలు, అందుకు వడ్డీ 87 కోట్ల రూపాయలు చొప్పున మొత్తంగా అసలు 1,267 కోట్ల రూపాయలు, మొత్తం వడ్డీ 463 కోట్ల రూపాయలు కలిపి 1,730 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో చెల్లించాల్సి ఉందని పిటీషన్‌లో వివరించారు. ఇందులో ప్రతివాదులైన కేంద్ర ప్రభుత్వం, ఎపి ట్రాన్స్‌కో, పెన్షన్ అండ్ గ్రాట్యూటీ ట్రస్టులకు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ పిటీషన్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఇదే తరహాలో బకాయిలు చెల్లించాలంటూ గతంలో వేసిన మరో కేసుతో కలిపి ఈ రిట్‌ను వచ్చే నెల 13వ తేదీన విచారణ చేస్తామని జస్టిస్ నవీన్‌రావు, జస్టిస్ శ్రీనివాస రావులతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

## లంపి వైరస్‌తో 57 వేల పశువులు మృతి

వ్యాక్సినేషన్ పెంచాలని రాష్ట్రాలకు కేంద్రం సూచన

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** దేశంలోని వివిధ రాష్ట్రాలోలలో లంపి వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ 57 వేల పశువులు మృతి చెందినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు గాను వ్యాక్సినేషన్‌ను పెంచాలని రాష్ట్రాలకే కేంద్రం సూచించింది. దేశంలోని గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాల్లో లంపి వైరస్ వ్యాపించగా, ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని కేసులు నమోదయ్యాయని కేంద్ర పశు సంవర్థక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పురు షోత్తం రూపాల మీడియాకు తెలిపారు. గుజరాత్‌లో పరిస్థితి మెరుగుపడిందని, పంజాబ్, హర్యానాల్లో ఈ వ్యాధి అదుపులో ఉందని చెప్పారు. అయితే రాజస్థాన్‌లో ఈ వ్యాధి విస్తరిస్తోందన్నారు. ఈ వైరస్‌ను నియంత్రించేందుకు గాను వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బాధిత రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో లంపీ వైరస్ సోకిన రాష్ట్రాలకు పొరుగున ఉన్న రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పరిస్థితిని అంచనా వేయడానికి, నియంత్రణ కార్యకలా పాలను పర్యవేక్షించడానికి ఐదు రాష్ట్రాలను సందర్శించినట్లు వివరించారు. తమ మంత్రిత్వ శాఖ ప్రతీ రోజూ లంపీ వైరస్ విషయమై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. లంపి వ్యాధికి వ్యతిరేకంగా గోట్ పాక్స్ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పని చేస్తోందన్నారు.

# జాతిని ఏకం చేయడానికే రాహుల్ భారత్ జోడో యాత్ర

తెలంగాణ ఆకాంక్షలు, ఆశలు నెరవేరడానికి యాత్రను విజయవంతం చేయాలి

పార్టీ నేతలు భట్టి, మధుయాష్కి, విహెచ్ పిలుపు



**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభావార్త:** దేశంలో ఉన్న మతాలు, కులాలను విడదీయకుండా, ఏకజాతిగా దేశం ఎదగాలని, ధనిక, పేద వర్గాల మధ్యన పెరుగుతున్న వ్యత్యాసాన్ని తగ్గించి ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా భారతజాతి నిర్మాణం జరిగే ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టినట్లు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్, మాజీ ఎంపి వి.హనుమంతరావులు తెలి పారు. అగ్రనేత చేపట్టిన రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర గురించి చర్చించేందుకు ఆదివారం సిఎల్‌పి కార్యాలయంలో భేటీ అయ్యారు. రాహుల్ పాదయాత్రతోపాటు రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, మునుగోడు ఉప ఎన్నిక తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ కార్యాక్రమాలను ఉచితాలుగా ముద్రవేసి సంక్షేమ పథకాలను రద్దు చేయడానికి బిజెపి నాంది పలుకుతున్న వేళ పేదలకు, సామాన్యులకు, సబ్బండ వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం జరుగాలని రాహుల్‌పాదయాత్ర చేస్తున్నట్లు వివరించారు. రాహుల్ పాదయాత్ర తెలంగాణలో మొదలయ్యే నాటికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు బడుగు, బలహీన వర్గాలు, బహుజనులు, పెద్ద ఎత్తున స్వాగతం పలకాల న్నారు. ఎన్నో సహజ వనరులు కలిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే దోపిడీలేని సమా జ నిర్మాణం జరుగుతుం దని, సామాజిక తెలంగాణ ఏర్ప డుతుందని, అలాంటి తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన తెలంగాణ బిడ్డలను దృష్టిలో ఉంచుకుని సోని యాగాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేపట్టి యాత్రను విజయవంతం చేయా లన్నారు. రాహుల్‌గాంధీతో అడుగులో అడుగులు వేయాలన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని బలహీనపరిచి మనువాద సిద్ధాంతాలతో రాష్ట్రాన్ని అతిక్రమించాలనే ప్రయత్నం చేస్తుందన్నారు.

# రెబల్‌స్టార్‌కి నిజమైన నిర్వచనం..

**కృష్ణంరాజు.. ఆ పేరు వినగానే తెలుగు తెరపై నిండైన ఆయన రూపం.. గంభీరమైన స్వరం... ఆకాశం ఎర్రబడిందా? అన్పించినట్టుగా ఉండే కళ్లు గుర్తుకొస్తాయి.. ఆయన నటన ఒక ఎత్తయితే. ఆయన నవ్వు ఒక ఎత్తు.. ఆయన డైలాగ్ డెలివరీ కూడ ప్రత్యేకమే.. ఉద్వేగం.. రౌద్రానికి సంబంధించిన సన్నివేశాల్లో ఆయన తన నట విశ్వరూపం చూపేవారు..**




తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో విషాదకరమైన ఆదివారం ఇది.. టాలీవుడ్ రెబల్ స్టార్ కృష్ణంరాజు (63) మృతిచెందారు.. ఆదివారం తెల్లవారుజామున 3.25 గంటలకు హైదరాబాద్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. 1940 జనవరి 20న పశ్చిమ గోదావరిజిల్లా మొగల్తూరులో ఆయన జన్మించారు. 187 సినిమాలు చేశారు. 1968లో 'చిలకా గోరింక' చిత్రంతో కృష్ణంరాజు తెలుగు చిత్రసీమ లోకి అడుగు పెట్టారు. నటుడిగానే కాకుండా రాజకీయాల్లో కూడ రాణించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ కేబినేట్‌లో కేంద్ర మంత్రిగా కృష్ణంరాజు పని చేశారు. వెటరన్ నటుడిగా, నిర్మాతగా ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు ఆలియాస్ కృష్ణంరాజు టాలీవుడ్‌లో సుదీర్ఘకాలం పాటు కెరీర్‌ను కొనసాగించారు. అనారోగ్య సమస్యలతో ఆయన కన్నుమూశారు.. కెరీర్ ఆరంభం నుంచి ఆయన విలన్‌గా నటించారు.. ఆయన చివరికి హీరోగా రూపాంతరం చెందారు. ఆ రోజుల్లో లక్షలాదిగా యువకుల హృదయాలను గెలుచుకున్నారు. కృష్ణంరాజు దాదాపు 183 సినిమాల్లో నటించారు. ఆయనలోని రెబలిజానికి అప్పట్లో యువత జేజేలు పలికింది.. అందుకే ఆయన రెబల్‌స్టార్‌గా ఎదిగారు.. ఆయన చివరిసారిగా ఈ ఏడాదిలో వచ్చిన ప్రభాస్ నటించిన చిత్రం రాధేశ్యామ్.. గోపీకృష్ణామూవీస్ ప్రొడక్షన్ బ్యానర్‌ను ఆయన ప్రారంభించారు. అనేక సినిమాలనునిర్మించారు. నటుడిగా కెరీర్‌లో అనే ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, ప్రతిష్టాత్మక నంది అవార్డులను కూడ దక్కించుకున్నారు. 'తాండ్ర పాపారాయుడు', భక్తకన్నప్ప', బొబ్బిలి బ్రహ్మన్న, బావ బావ మరిది , ధర్మాత్ముడు, జీవన తరంగాలు, కృష్ణ వేణి ఆయన నటించిన పాపులర్ చిత్రాలు..











**డైరెక్టు చేయాలనే కల నెరవేకుండానే..**

అబ్బాయ్‌ని డైరెక్టు చేయాలన్నది పెదనాన్న కృష్ణంరాజు ఆలోచన.. కానీ అది నెరవేరలేదు.. నిజానికి దీనికోసం ఆయన చాలా కసరత్తు చేశారు. కానీ ఒక్క అడుగు పడకుండానే ఆయన అంతర్ధానం అయ్యారు.. నింగిలో తారగా మెరిశారు.. మూడేళ్ల క్రితం బర్త్‌డే



'డార్లింగ్' ప్రభాస్‌కు పెదనాన్న కృష్ణంరాజుతో ఉన్న సాన్నిహిత్యం, అనుబంధం ఎంతో గొప్పది.. ప్రభాస్‌ను హీరోగా నిలి బెట్టింది.. ఆయన కెరీర్‌ను ఒక్కోమెట్టు తీర్చిదిద్దింది పెదనాన్న కృష్ణంరాజు. ఇవాళ ప్రభాస్ భారతేదశంలో గొప్ప హీరోల్లో ఒక పాన్‌ఇండియా స్టార్‌గా ఉన్న సంగతి తెలిసిందే.. పెదనాన్న కృష్ణంరాజు మృతిని ప్రభాస్ తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు.

సందర్భంగా ప్రభాస్‌తో సినిమా గురించి కృష్ణంరాజు స్వయంగా వివరాలు వెల్లడించారు. ప్రభాస్ కటౌక్‌కు అదిరిపోయే స్క్రిప్టు రెడీ అయ్యిందని, చక్కని సామాజిక సందేశంతో కూడుకున్నసినిమా అవుతుందని, ఒక్క అడుగుతో వేయి అడుగులు పడేలా ఇన్‌స్పైర్ చేసే కథాంశం కుదిరిందని తెలిపారు. కృష్ణంరాజు స్వయంగా ఈకథను సిద్ధం చేసుకున్నట్టు వెల్లడిం చారు.. ఆ సందర్భంలో మీరే డైరెక్టు చేయొచ్చుకదా? అని మీడియా ప్రశ్నించగా, తాను ఆసక్తిగానే ఉన్నానని అన్నారు. కాగా నిజంగా ఆ ఒక్క అడుగు గనుక పడి ఉంటే పాన్‌ఇండియా రేంజ్‌లోనే ఉండేదేమో అనే చర్చ అభిమానుల్లో సాగింది. చివరికి కృష్ణంరాజు తన కల నెరవేరకుండానే అందని తీరాలకు చేరుకున్నారు.















ఎన్టీఆర్, ఎఎన్నార్, కృష్ణ ఈ ముగ్గురూ కూడ హీరోలుగా ఒకస్థాయి వచ్చిన తర్వాత సొంత బ్యానర్‌ను ఏర్పాటు చేసుకుని సినిమాలు నిర్మిస్తూ వచ్చారు. కానీ కృష్ణంరాజు అలాకాదు.. హీరోగా సరైన బ్రేక్ కోసం చాలా కాలం వెయిట్ చేసిన ఆయన గోపీకృష్ణామూవీస్ పేరుతో సొంత నిర్మాణ సంస్థను స్థాపించారు.. సొంత నిర్మాణ సంస్థ ద్వారానే ఆయన ఒకింత నిలదొక్కుకున్నారు.. అప్పట్లో ఆ బ్యానర్‌లో ఆయన చేసిన ప్రతిసినిమా సూపర్‌హిట్ అయ్యాయి.. ఆయన సినిమా ల్లో పాటలు కూడ చాలా బాగుంటాయనే పేరుంది.

**సినీ ప్రముఖుల సంతాపం**

**పెద్దన్నలా ప్రోత్సహించారు: మెగాస్టార్ చిరంజీవి:** కృష్ణంరాజుగారు ఇక లేరు అనే మా ఎంతో విషాదకరం. మా ఊరి హీరో చిత్రపరిశ్రమలో నా తొలిర్జోఉల నుంచి పెద్దన్నలా ఆప్యాయంగా ప్రోత్సహించిన ఆయనతో నాటి 'మనవూరి పాండవులు' దగ్గర నుంచి నేటి వరకు నా అనుబంధం ఎంతో అత్మీయమైనది. కేంద్ర మంత్రిగా, ఎన్నో సేవలను అందించారు.. ఆయన లేని లోటు వ్యక్తిగతంగా నాకు సినీ పరిశ్రమకు లక్షలాది మంది అభిమానులకు ఎప్పటికీ తీరనిది.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా తమ్ముడు లాంటి ప్రభాస్‌కు సానుభూతి వ్యక్తం చేస్తు న్నాను.

**మంచి తనానికి మారుపేరు: బాలకృష్ణ:** మంచితనానికి మారుపేరైన కృష్ణంరాజుగారి మరణం తీవ్రంగా కలిచివేసింది. సినీ,రాజకీయ రంగాల్లో ఆయన చెరగని ముద్ర .విలక్షణమైన నటనతో ప్రేక్షకుల మదిలో రెబల్‌స్టార్‌గా శాశ్వత స్థానం సంపాదించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు..ఆయనతో కలిసి రెండుచిత్రాల్లో నటించటం ఎప్పటికీ మర్చిపోలేని గొప్ప అనుభవం. ఆయనతో మా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది ఈరోజున ఆయన మనమధ్య లేక పోవటం దురదృష్టకరం..

**రౌద్రరస వీరుడు ఆయన: పవన్‌కల్యాణ్:** తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక పంథాను కలిగిన నటులు కృష్ణంరాజుగారు. రౌద్ర రస ప్రధానమైన పాత్రలను ఎంతగా మెప్పించే వారో కరుణ రసంతో కూడిన పాత్రల్లోనూ అలాగే ఒదిగి పోయేవారు. నటుడిగా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు పొందిన ఆయన తుదిశ్వాస విడిచారనే విషయం దిగ్భ్రాంతిని కల్గించింది. భక్తకన్నప్ప'లో అభినయం ప్రత్యేకం.. అందులో శివభక్తిని చాటే సన్నివేశాలను రక్తికట్టించారు.. బొబ్బిలి బ్రహ్మన్న, అమరదీపం, తాండ్ర పాపారా యుడు, మహ్మద్ బిన్ తుగ్లక్, పల్నాటి పౌరుషం లాంటి చిత్రాలు ఆయన శైలి నటనను చూపాయి.. ప్రజాజీవితంలో ఆయన ఎంతో హుందాగా మెలిగారు. కేంద్రమంత్రిగా సేవలందించారు.

**సినీరంగానికి ఎనలేని కృషి చేశారు: మహేష్**

కృష్ణంరాజుగారు ఇక లేరని తెలిసి షాక్ అయ్యాను. నాకు, మొత్తం పరిశ్రమకు చాలా బాధాకరమైన రోజు. ఆయన జీవితం..ఆయన చేసిన పని.. సినిమా రంగానికి ఆయన చేసిన ఎనలేని కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయి.. ఈ కష్ట సమయంలో ప్రభాస్‌కు మరియు కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సానుభూతి.



'భక్త కన్నప్ప', 'త్రిశూలం', 'బొబ్బిలి బ్రహ్మన్న', 'తాండ్రపాపారాయుడు', 'విశ్వనాథ నాయకుడు', 'రంగూన్ రౌడీ' వంటి సినిమాలు ఆయన కెరీర్‌లో ప్రత్యేకమైనవిగా కన్పిస్తాయి.. పిసిరెడ్డి, వి.మధుసూదనరావు, దాసరి నారాయణ రావు, వంటి వారి దర్శకత్వంలో ఆయన ఎక్కువ సినిమాలు చేశారు. ఆయన సరసన హీరోయిన్లుగా చాలా మంది నటించినప్పటికీ హిట్‌పెయిర్‌గా జయసుధ, జయప్రద, రాధిక ఉన్నారు..



కృష్ణంరాజు హీరోగా నిలదొక్కుకో వాలనుకునే సమయానికి పోటీ మామూలుగా ఉండేది కాదు. ఒకవైపు ఎన్టీఆర్, ఎఎన్నార్, మరోవైపు కృష్ణ, శోభన్‌బాబు, ఎవరి జోనర్‌లో వారు దూసుకు పోయేవారు. అలాంటి పరిస్థితుల్లో తాను నిలదొక్కుకోవాలంటే తనకంటూ ప్రత్యేకమైన జోనర్ ఉండాలి.. అందుకే వాళ్లకు భిన్నంగా కృష్ణంరాజు మాస్ యాక్షన్ సినిమాలపై ఆసక్తిచూపారు. అదే ప్లస్ పాయింట్ అయ్యింది. విలేజ్ నేపథ్యంలోని రౌడీయిజంలోనే హీరోయిజం చూపించే పాత్రలకు ఆయన కేరాఫ్‌గా మారిపోయారు.



**ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు 1940 జనవరి 20న జన్మించారు.. 1970, 60ల్లో దాదాపు 183 చిత్రాల్లో నటించారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించారు భాజపా తరపున 12వ లోక్‌సభ ఎన్నికల్లో కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 13వ లోక్‌సభకు కూడ నరసాపురం లోక్‌సభ నియోజవర్గం నుంచి ఎన్నికై అటల్ బిహారీ వాయ్‌పేయి మంత్రివర్గంలో స్థానం సంపాదించారు.. 2009 మార్చిలో భాజపాను వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. తర్వాత ఎన్నికల్లో రాజమండ్రి నుంచి లోక్‌సభకు పోటీ ఓటమిచెందారు.**



కృష్ణంరాజుది దానగుణం.. ఆయన ఇంటికి వెళ్లినవారికి అత్యంత భారీగా భోజనం వడ్డిస్తారనే పేరుంది.. స్వతహాగా భోజన ప్రియుడు అయిన ఆయన షూటింగ్‌లో ఉన్నవారందరికీ ఇంటి నుంచి భోజనం తెప్పించేవారని చెబుతూ ఉంటారు. ఆయన ఓ సందర్భంలో చెప్పి సంగతి ప్రకారం.. దాదాపు 35 ఏళ్ల క్రితం లండన్ నుంచి ఖరీదైన కెమేరాను తెప్పించారు.. ఓ వేడుకలో దాన్ని చిరంజీవి చూసి ఆశ్చర్య పోయారు.. 'ఎక్కడిది అన్నయ్య ఇంత ఖరీదైన కెమేరా? ..లండన్‌లో దీన్ని చూశాను. ఇష్టపడినప్పటికీ కొందామంటే చాలా ఖరీదు అవుతుందని వదిలేశాను..అని కృష్ణంరాజుతో చిరంజీవి అన్నారు. ఈ మాటలు విన్న వెంటనే కృష్ణంరాజు ట్యాగ్‌తో ఉన్న కెమేరాను చిరంజీవి మెడలో వేశారు.అలా చిరంజీవికి కృష్ణంరాజు ఇచ్చిన ఖరీదైన బహుమతి అది.



నటుడిగా కొన్ని తరాల ప్రేక్షకులను ప్రభావితం చేసిన కృష్ణంరాజు అభిమానులను వదిలివెళ్లటం విచారించదగ్గ విషయం.. రాజసం నిండిన రూపం, ఆదేశించే స్వరరో.. శాసించే కళ్లు నవ రసాలను అదిరించి, నడిపించే అలాంటి నటుడిని ఇకపై చూడటం కష్టమే.. తాను ఒక పచ్చని చెట్టుకింద పడుకుని ఆకాశం వంక చూస్తూ, ,ఎవరికీ ఎపుడూ ఎలాంటి అన్యాయం చేయలేదనే గర్వంతో గుండెలపై చేయి వేసుకుని తుది శ్వాస విడవాలనేది ..తన చివరి కోరిక అని కృష్ణంరాజు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన కోరుకున్నవిధంగాగానే వెండితెరపై, నిజజీవితంలో మచ్చలేని చంద్రుడిగా నిలిచిపోయారు.

— కె.సురేష్ బాబు













## 'సైమా' వేడుకల సంబరం



ప్రతిష్టాత్మక సైమా (సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) ఏటా ఎంతోఘనంగా జరిగే ఈ అవార్డుల వేడుక ఈ ఏడాది బెంగళూరులో ఆరంభమైంది.. ఈ అవార్డుల ఎంపిక పోల్స్ ద్వారా జరగ్గా తెలుగు సినిమాల్లో గత ఏడాది రిలీజైన చిత్రాల్లో అనేక అంశాల్లో పలుచిత్రాలు అవార్డులను దక్కించుకున్నాయి. దాదాపుఅన్నివర్గాల్లో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ , దర్శకుడు సుకుమార్ నుంచి వచ్చిన 'పుష్ప' దుమ్మురేపింది.. ఉత్తమ చిత్రంగా పుష్ప, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ నటుడు అల్లు అర్జున్, ఉత్తమ నటి పూజాహెగ్డే 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్), ఉత్తమ సహాయనటుడు జగదీష్ ప్రతాప్ బండారి(పుష్ప), ఉత్తమ సహాయనటి వరలక్ష్మీశరత్‌కుమార్ (క్రాక్), ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ (పుష్ప) ఉన్నారు. నటసింహ బాలకృష్ణ నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'అఖండ' గర్జించింది.. బెస్ట్ ఫీమేల్ సింగర్‌గా జై బాలయ్యసాంగ్‌కు గానూ గీతామాధురికి అవార్డు వరించింది. ఇక ఈసినిమాలో అద్భుతమైన విజువల్స్ చూపించిన సినిమాటోగ్రాఫర్ రామ్‌ప్రసాద్‌కు ఉత్తమ సినిమాటోగ్రఫీ అంశంలోఅవార్డు వచ్చింది..

## 'ది లైఫ్ ఆఫ్ ముత్తు' రిలీజ్ డేట్

తమిళ స్టార్ హీరో శింబు, స్టార్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ కాంబినేషన్‌కు ఓ స్పెషల్ క్రేజ్ ఉంది.. వీరి కాంబినేషన్‌లో వచ్చిన రెండు చిత్రాలూ మంచి విజయాలను అందుకున్నాయి. ఇపుడు మూడో సినిమాగా , వెందు తనిందదు కాదు. రూపొం దింది..సిద్ధీ ఇధ్నానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. రెండు భాగాలుగా తెరకెక్కిన ఈ చిత్రం ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై ఇషారి కె.గణేష్ భారీఎత్తున నిర్మించారు. ఈచిత్రాన్ని తెలుగులో ప్రసిద్ధ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేస్తోంది... ఈనెల 15న విడుదల కానున్న ఈచిత్రం గురించి నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడారు..



ట్రైలర్ చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అన్నారు. చాలా పాజిటివ్‌గా ఉందనిపించిందన్నారు. శింబు యాక్టింగ్ గురించి, గౌతమ్ మీనన్ టేకింగ్ గురించి, రెహమాన్ మ్యూజిక్‌గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. శింబూకు తెలుగులో కూడ మంచి ఫాలోయింగ్ ఉందనే సంగతి తెలిసిందే..ఇపుడు ది లైఫ్ ఆఫ్ ముత్తు తో అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు..

## సమంత 'యశోద' టీజర్

పాన్ ఇండియా స్టార్ సమంత ప్రధాన పాత్రలో నటించిన చిత్రం యశోద... శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రొడక్షన్ నెం14గా శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు.. హరి-హరీష్ ఈచిత్రానికి దర్శకులు. వరలక్ష్మీశరత్‌కుమార్, ఉన్ని ముకుందన్, రావు రమేష్, మురళి శర్మ, సంపత్ రాజ్ కీలకపాత్రలు పోషించారు.. తాజాగా ఆదివారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు.. యశోదలో సమంత గర్భవతిగా కన్పించనున్నారని టీజర్‌ను చూస్తే తెలుస్తోది.. గర్భిణీ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో లేడీ డాక్టర్ ఆమెకు చెబుతుంటే, అందుకు విరుద్ధంగా ఆమెజీవితంలో ఘటనలు జరుగుతున్నట్టు టీజర్‌లో చూపించారు. ఈసినిమాలో ఉన్ని ముకుందన్ డాక్టర్ రోల్ చేస్తున్నారు. టీజర్‌లో కంటెంట్ మాత్రమే కాదు, క్వాలిటీ అవుట్‌పుట్ కూడ ఉంది.




విజువల్స్ రిచ్‌గా ఉన్నాయి.. లొకేషన్స్ అట్రాక్ట్ చేశాయి. మణిశర్మ నేపథ్య సంగీతం ఉత్కంఠ పెంచింది.. ఇందులో సమంత చాలా కొత్తగా కన్పించింది.. త్వరలో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడారు. జాతీయ స్థాయిలో అన్ని భాషల ప్రేక్షకుల నుంచి టీజర్‌కు మంచి స్పందన లభించింది.. జాతీయస్థాయిలో దాదాపు 1400కు పైగా థియేటర్లలో టీజర్‌ను విడుదల చేశారు.

## పవర్‌స్టార్‌చే ట్రైలర్ రిలీజ్



యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. రాజావారు రాణిగారు, ఎస్ ఆర్ కల్యాణమండపం, సమ్మతమే చిత్రాలతో అలరించిన కిరణ్ హీరోగా ఇపుడు నేను మీకు బాగా కావాల్సిన వాడిని. చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.. కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య దీప్తి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాకు ఎస్ఆర్ కల్యాణ మండపం డైరెక్టర్ శ్రీధర్ గాదే దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మూవీ టీం రిలీజ్ చేసిన ట్రైలర్ చూస్తుంటే సినిమాలోఅన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌సమపాళ్లలో ఉన్నట్టు తెలుస్తోంది. కిరణ్ మాస్ లుక్‌లో ఆకట్టుకున్నారు. కిరణ్ ఈసినిమాలో క్యాబ్ డ్రైవర్‌గా కన్పించనున్నారు. ప్రముఖ దర్శకుడు, నటుడు ఎస్వీ కృష్ణారెడ్డి ఈసినిమాలో కన్పిస్తున్నారు. కిరణ్ అబ్బవరంతో పాటు కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ కూడ కన్పించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రంలో కిరణ్‌కు జోడీగా సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటించింది.. ఈమూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా పాటలకు మంచి స్పందన వచ్చింది. కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈసినిమా ఈనెల 16న విడుదల కానుంది.

## 'దర్శకేంద్రుని' ప్రశంసలు



మధు క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా ప్రముఖ వ్యాపారవేత్త డి.మధు నిర్మించిన చిత్రం పంచతంత్ర కథలు.. నోయెల్, నందిని రాయ్, సాయిరోనక్, నిహాల్ కోదర్తి, అజయ్ కతుర్వర్ , గీతా భాస్కర్, ప్రణీత పట్నాయక్, సాదియ కీలకపాత్రలు పోషించారు.. ఐదు కథల సమాహారంగా రూపొందిన ఈచిత్రం ద్వారా గంగనమోని శేఖర్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.. ప్రస్తుతం ఈచిత్రం తెలుగు ఓటిటి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఇప్పటికే పలువరు సినీ ప్రముఖులు ఈ చిత్రానిన ప్రశంసించారు. తాజగా దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు ఈచిత్రాన్ని వీక్షించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. పంచతంత్ర కథలు చూశానని దాని గురించి ఐదు మాటల్లో చెబుతానని అన్నారు. మంచి లొకేషన్స్ మంచి మ్యూజిక్ , మంచి పాటలు , మంచి సెలక్షన్ ఆఫ్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్ కుదిరిందన్నారు.. కులవ్యవస్థ గురంచి పెద్దకులం, చిన్న కులం-కాకుండా ప్రేమకు కులాలు అడ్డురావనే అంశాన్ని చాలాఅంశాన్ని సున్నితంగా ఎక్కువ మెలోడ్రామా లేకుండా చక్కగా చేశారన్నారు.. నూతన నటులు కూడ చాలా చక్కగా చేశారని అన్నారు.. కచ్చితంగా ఇది చూడాల్సి మూవీ అన్నారు..మూడో పాయింట్ అహల్య అనే మరో షార్ట్ స్టోరీలో తన బిడ్డను పోషించుకోవటం కోసం వ్యభిచారిణిగా మారిన అమ్మాయి, పెయింటర్ మధ్య జరిగే ఎపిసోడ్ చాలా అద్భుతంగా చిత్రీకరించటం జరిగిందన్నారు.

# టిఆర్ఎస్, బిజెపిలతో తెలంగాణకు పొంచి ఉన్న పెద్దప్రమాదం



- పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- మునుగోడు అభ్యర్థి స్రవంతితోపాటు టిక్కెట్ ఆశించిన నేతలతో భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు మును గోడు ఉప ఎన్నికలు కీలకం అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసరంలో మును గోడు నేతలతో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమా వేశంలో మాట్లాడారు. పల్లెరవికుమార్, కైలాష్ నేత, కృష్ణారెడ్డిలు మునుగోడు టికెట్ ఆశిం చారని, అయితే అందరి పేర్లను సోనియా గాంధీకి పంపించామని తెలిపారు. అందరూ అర్హులే అయినప్పటికీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో స్రవంతిని అభ్యర్థిగా నియమించామన్నారు. టికెట్ రాని వారికి కొంత అసంతృప్తి ఉండటం సహజం అన్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. పల్లెరవి, కైలాష్ నేత, కృష్ణారెడ్డి మునుగోడు టికెట్ ఆశించారని అయినప్పటికీ స్రవంతిని అదిష్టానం అభ్యర్థిగా నియమించిందన్నారు. టికెట్ రాకపోవడంతో వారు కొంత అసంతృప్తితో ఉన్నారన్నారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించడం అభినందనీయమం అన్నారు. విభజించు, పాలించూ అనే బ్రిటీష్ విధానాన్ని బిజెపి అమలు చేస్తుందంటూ మండిపడ్డారు. మోడి నేతృత్వంలో దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెలు తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు మును గోడు ఉప ఎన్నిక కీలకం అన్నారు. మునుగోడు కాంగ్రెస్ నాయకుల స్ఫూర్తి ఆదర్శనీయమని, మునుగోడులో పార్టీ గెలుపుకుని నేతలంతా కృషి చేస్తామని హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కైలాష్, పల్లెరవి, కృష్ణారెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

కెసిఆర్ ప్రయత్నం అంతా యుపిఏ కూటమిని విచ్ఛిన్నం చేయడానికేనని రేవంత్‌రెడ్డి అన్నారు. మోడి ఇచ్చిన సుపారి ఒప్పందంలో కెసిఆర్ బిజెపికి పరోక్షంగా సహకారం అందిస్తున్నారన్నారు. కెసిఆర్ ఎన్‌డిఏను గద్దెదించాలనుకుంటే ముందు వారి భాగస్వాములను బయటకు తీసుకుని రావాలన్నారు. మళ్లీ కెసిఆర్ సిఎం అయ్యేందుకు మోడి ప్రధాని అయ్యేందుకు టిఆర్ఎస్, బిజెపి పరసర్పరం సహకరించుకుంటున్నాయని ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో సమస్యలను పక్కదారి పట్టించేందుకు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. కుట్రలో సామాన్యులు సమిధులు అవుతున్నారన్నారు. టిఆర్ఎస్, బిజెపిలతో తెలంగాణ సమాజానికి పెద్ద ప్రమాదం పొంచి ఉందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.

సిఎం విఆర్ఏలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతోనే వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కేవలం 50రోజుల్లోనే రాష్ట్రంలో 28 మంది ఉద్యోగులు చనిపోయారని అన్నారు. గతంలో ఆర్‌టిసి కార్మికుల చావుకు కూడా కెసిఆర్ కారణం అయ్యారన్నారు. తక్షణమే విఆర్ఏలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలన్నారు.

### తీసేసిన నాయకులు ఎవరు ఎవరిని కలిస్తే ఏముంది?

తీసేసిన నాయకులు ఎవరు ఎవరిని కలిస్తే ఏముందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామిని కెసిఆర్ కలవడంపై తనదైన శైలిలో స్పందించారు. సార పాతదే, సిసా కొత్తదేమో అంతేగా అన్నారు.



# మంత్రి కెటిఆర్‌పై కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి ప్రశంసలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 11:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ప్రశంసల వర్షం కురిపించారు. ఆదివారంనాడు ప్రగతి భవన్‌కు వచ్చిన సందర్భంగా కెటిఆర్‌తో సమావేశమైనట్లు కుమారస్వామి ట్వీట్ చేశారు. ఈ సమావేశంలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన పలు అంశాలతో పాటు జాతీయ రాజకీయాలపై కీలకంగా చర్చించామని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో గొప్ప దృక్పథం కలిగిన, సమర్థవంతమైన నాయకుడు కెటిఆర్ అని కుమారస్వామి పేర్కొన్నారు. కెటిఆర్‌తో జరిగిన చర్చ చాలా అర్థవంతంగా జరిగిందన్నారు. కెటిఆర్ ఇచ్చిన ఆతిథ్యం, ఆయన చూపిన అభిమానానికి తాను ఉప్పొంగిపోయానని తెలిపారు.

# ద్వారక శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి అస్తమయం

**నార్సింగ్‌పూర్ (ఎంపి), సెప్టెంబరు 11:** బదరీపీఠ పాలిత స్వామీజీ శంకరాచార్య స్వరూపానంద సరస్వతి స్వామీజీ పరమపదించారు. మధ్యప్రదేశ్‌లోని నార్సింగ్ పూర్‌జిల్లా గోటేగావ్ సమీపంలోని జోటేశ్వర్‌ధామ్‌లో ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.



99వ యేట అడుగుపెట్టిన ఆయన చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నెల 3వతేదీ ఆయన 99వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఆయన ద్వారక శారదాపీఠం, జ్యోతిమఠం బద్రీనాథ్ శంకరాచార్య. రామమందిర నిర్మాణం కోసం శంకరాచార్య సుదీర్ఘ న్యాయ పోరాటం చేసారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. స్వరూపానంద సరస్వతి హిందువుల్లో గొప్ప మతనాయకుడిగా పరిగణనలోనికి వచ్చా రు. చివరి క్షణంలో శంకరాచార్య అనుచరులు, శిష్యులు ఆయన వద్దనే ఉన్నారు. ఆతడు బ్రాహ్మణుడు అయ్యాడన్న సమాచారం తెలియగానే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆశ్రమానికి చేరుకోవడం ప్రారంభిం చారు. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలోని డిఘోరి గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లితండ్రులు ఆయనకు పోతిరామ్ ఉపాధ్యా య అని పేరుపెట్టారు. తొమ్మిదేళ్ల ప్రాయంలోనే ఇల్లువదిలి మత ప్రయాణం మొదలుపెట్టారు. ఈ సమయంలో ఆయన ఉత్తరప్రదేశ్‌లోని కాశీకి కూడా చేరారు. ఇక్కడ అతడు బ్రహ్మలిన్ శ్రీస్వామి యకర్పాత్రి మహారాజ్ వేద వేదాంగం, గ్రంథాలను నేర్చుకున్నారు. 1942లో కేవలం 19 యేళ్ల వయసులోనే విప్లవ సన్యాసిగా పేరు తెచ్చుకున్నారు. అప్పట్లో బ్రిటిష్ పాలకులపై దేశంలో స్వాతంత్ర్య పోరాటం సాగుతోంది. స్వామి స్వరూపానంద 1950లో దండి సన్యాసిగా చేరి 1981లో శంకరాచార్య బిరుదు పొందారు. 1950 లో జ్యోతిష్పీఠానికి చెందిన బ్రహ్మలిన్ శంకరాచార్యస్వామి బ్రహ్మానంద సరస్వతి నుంచి దండ సన్యాసదీక్షను స్వీకరించి స్వామి స్వరూపానందసరస్వతిగా ప్రసిద్ధి చెందారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 5072.. మృతులు ఏడుగురు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5072కేసులు నమోదయ్యాయి. 7మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,92,779కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,19,264మంది కోలుకోగా 45,365మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 4,44,92,779**

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,150కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,10,131కి చేరగా, 79,55,268మంది వరకు కోలుకున్నారు. 1,48,285మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,69,332కి చేరింది. అందులో 66,88,107మంది కోలుకున్నారు. 70,904మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,58,178కి చేరింది. అందులో 40,13,541మంది కోలుకు న్నారు. 40,258మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,73,236కి చేరింది. అందులో 35,30,302మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2022లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో

# నారాయణ ఆల్‌టైమ్ రికార్డు



శిశిర్ | లక్ష్మీసాయిలోహిత్‌రెడ్డి | సాయిసిద్ధార్థ్ | ధీరజ్ కె | జ్ఞానమహేశ్ | దివ్యాన్షు మాలు | నందన్‌మంజునాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఇఇ)-2022 అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో దేశంలోనే మరి ఏ ఇతర విద్యాసంస్థకు సాధ్యంకాని రీతిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను నారాయణ విద్యార్థి శిశిర్ కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఆలిం డియా ఫస్ట్ ర్యాంక్ లాంటి అరుదైన రికార్డును నారాయణ రెండోసారి సాధించటం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 2, 4, 8, 10, 11, 12 వంటి టాప్-12 ర్యాంకుల్లో రికార్డు స్థాయిలో 7 టాప్ ర్యాంకులతో 60 శాతం ర్యాంకులు సాధించినట్టు చెప్పారు. అలాగే 100లోపు 17, 26, 33, 40, 43, 44, 58, 59, 61, 74, 77, 79, 81, 82, 86 వంటి ర్యాంకులతో మొత్తం 22 ర్యాంకులు సాధించి తమ ఏకఛత్రాదిపత్యాన్ని మరోసారి కొనసాగించామన్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 10లోపు 19 ర్యాంకులు, 100లోపు 81 ర్యాంకులను కైవం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయడంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటి రారని ఆలిండియా ఓపెన్ కేటగిరీలో శిశిర్ మొదటి ర్యాంక్‌ను, లక్ష్మీసాయి లోహిత్ రెడ్డి 2వ ర్యాంక్‌ను, సాయి సిద్ధార్థ 4వ ర్యాంక్‌ను, ధీరజ్ కే 8వ ర్యాంక్‌ను, జ్ఞానమహేష్ 10వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు.

**ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్న విద్యార్థి శిశిర్**
**టాప్-10లో 1, 2, 4, 8, 10 ర్యాంకులు సొంతం**

దేశవ్యాప్తంగా 165000 మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూ పొందించిన ప్రణాళిక, వారాం తపు టాపిక్ వైజ్, క్యుములేటీవ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్‌లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాతవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు.

మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.



# ఎస్సై, కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

## గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభావార్త:** ఎస్సై, కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో రూల్ ఆఫ రిజర్వేషన్లు పాటించాలిన ఎస్,ఎస్టి,బిసి విద్యార్థులకు కటాఫ్, నెగెటివ్ మార్కులు తీసేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బంజారాలు మీడియాతో మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షల్లో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 40మార్కులు, బిసి విద్యార్థులకు 50మార్కులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2016 సంవత్సరంలో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ప్రిమిలినరీ పరీక్షల్లో రూల్‌ఆఫ్ రిజర్వేషన్లు పాటించారని 2018లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 60మార్కులు, బిసి విద్యార్థులకు 70 క్వాలిఫై మార్కులతో ఎలాంటి నెగిటివ్ మార్కులు లేకుండా నిర్ణయించారన్నారు. కానీ 2022 ప్రిమిలినరీ పరీక్షల్లో మాత్రం ఓసి విద్యార్థులతో సమానంగా ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు 60క్వాలిఫై మార్కులను కేటాయించారని ఇది రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రూల్‌ఆఫ్ రిజర్వేషన్లు పాటించి దళిత బహుజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిఎస్‌ఎల్‌పిఆర్‌బి చైర్మన్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు న్యాయం చేయకుంటే ప్రగతిభవన్ ముట్టడి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నంగారభేరి లాంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గణేష్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రమేష్‌నాయక్, బాలాజీనాయక్, శంకర్‌నాయక్, సుధీర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గణనాథుల వ్యర్థాలు

## పది రోజుల్లో 80,202 మెట్రిక్ టన్నులు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా నగరంలో పది రోజుల పాటు భారీగా వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించినట్లు జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. సెప్టెంబరు 1వ తేది నుంచి 11వ తేది వరకు దాదాపు 10 రోజుల పాటు మొత్తం 80,202 మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించినట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా అదనంగా వాహనాలను ఏర్పాటు చేసి ఎక్కువ మొత్తంలో 7124 ట్రిప్పులు ద్వారా జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించారు. గణేష్ నవరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా 74 కొలనులను ఏర్పాటు చేయగా, మండపాల వద్ద, గణేష్ శోభయాత్ర సందర్భంగా చెత్త సేకరణ త్వరగా చేపట్టేందుకు 10వేల మంది పారిశుధ్య కార్మికులు 24గంటల పాటు పనిచేశారు. గతంలో కంటే నిమజ్జనం వ్యర్థాలను సత్వరమే తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. కార్మికులు అహర్నిశలు కృషి చేసి ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించారు. ఇదే స్పూర్తితో ఈ తరహా సేవలు కొనసాగించాలని కమిషనర్, మేయర్, డిప్యూటీ మేయర్లను కొనసాగించాలని, ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# రష్యా ఆధీనంలోని ప్రాంతాలపై పట్టు సాధిస్తున్న ఉక్రెయిన్

## కీవ్‌సమీపంలోని ఇజియం బేస్‌ను ఖాళీ చేసిన రష్యాదళాలు



**క్యీవ్, సెప్టెంబరు 11:** ఉక్రెయిన్‌దళాలు ముందుక దూసుకురావడంతో మాస్కో ఇపుడు ఉక్రెయిన్‌లోని ఈశాన్య ప్రాంతంలో తన స్థావరాలను నిలిపివేసింది. ఖర్కివ్ ప్రావిన్స్‌లోని లిజియమ్ ప్రాంతంలో మాస్కో ఘోరంగా ఓటమి చెందింది. మార్చినెలలో రాజధాని క్యీవ్‌నగరంవైపునకు దూసుకువచ్చిన దళాలకు క్యీవ్ సమీపంలోనే ఇజియమ్ ప్రాంతంలో గట్టిషాక్ తగిలింది. ఆరునెలలపాటు కొనసాగుతున్న ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు ఇదొక కీలక విజయమనే చెప్పాలి. వేలాదిమంది రష్యా సైనికులు అక్కడినుంచి తరలిపోతుండటమే కాకుండా అక్కడ నిల్వచేసిన ఆయుధసామగ్రిని కూడా తమవైపునకు తరలించారు. రష్యా శక్తులు లిజియమ్‌ను తమ రవాణా బేస్‌గా వినియోగిస్తున్నాయి. ఉత్తరంవైపునుంచి, సమీపంలోని డాన్‌బాస్ ప్రాంతంనుంచి వస్తున్న దాడులకు అనుగునంగా ఈ ఆయుధసామగ్రి బేస్‌గా లిజియమ్‌ను ఎంపికచేసుకున్నారు. రష్యా ప్రభుత్వ అధీనంలోని టాస్ వార్తా సంస్థ ఇందుకు సంబంధించి వివరాలు ప్రస్తావిస్తూ రష్యా రక్షణమంత్రిత్వశాఖ ఈప్రాంతంనుంచి తమ దళాలను వచ్చేయాలని ఆదేశించిందని, పొరుగుననే ఉన్న డోనెట్స్క్‌లో ఉండాలని సూచించినట్లు వెల్లడించింది. ఖర్కివ్‌లోని రష్యా అధిపతి అక్కడి నివాసితులను ఖాళీచేయాలని, రష్యాకువెళ్లిపోయి ప్రాణాలు కాపాడుకోవాలనికూడా హుకుంజారీచేసారు. రష్యా అధీనంలోని ప్రాంతంనుంచి ప్రజలు కార్లలో తరలి పోతుండటంతో ట్రాఫిక్‌జామ్ కూడా ఏర్పడినట్లు అక్కడి దృశ్యాలు కళ్లకు కట్టినట్లు తెలిపాయి. ప్రతిదాడులద్వారా ఉక్రెయిన్ సాయుధ దళాలు సుమారు రెండువేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని రష్యా అధీనంనుంచి విముక్తిచేసినట్లుప్రకటించాయి.

# మంజీర గేట్లు ఎత్తివేత

**పుల్కల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు నిండు కుండలా ఉరకలు వేస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని మంజీరా ప్రాజెక్టు పరుగుతు పెడుతోంది. కర్ణాటక, మహారాష్ట్రాలలో సైతం వర్షాలు కురుస్తుండంతో అక్కడి నుంచి మంజీరాకు వరద నీరు చేరుకుంది. ప్రాజెక్టు 6, 9, 15 నంబరు గల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలినట్లు డీఈ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంజీరా ప్రాజెక్టు సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 29.350 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారి తెలిపారు. ప్రాజెక్టు నుంచి 34వేల 831 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు వివరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండని అధికారులు సూచించారు.



# విఆర్ఏల సమ్మె పట్టదా?

≫ ఎమ్మెల్యే సీతక్కను కలసి తమ పక్షాన ప్రభుత్వంపై పోరాడాలని విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో వీఆర్ఏల సమస్యలను ప్రస్తావించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న దాదాపు 23 వేల మంది వీఆర్ఏలు అందరికీ పే స్కేల్ అమలు చేస్తామని రెండేళ్ల క్రితం సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని గుర్తు చేస్తామని హామీ ఇచ్చారు. విఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏ జేఏసి నేతలు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్హతతో పదోన్నతి అవకాశం ఉన్నప్పటికీ వీఆర్వో వ్యవస్థ రద్దు వల్ల పదోన్నతి లేకుండా పోయిందనీ, దీంతో వీఆర్ఏల భవిష్యత్తు అంధకార బంధురమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జిల్లాల పెంపు వల్ల పెరిగిన ఖాళీలు పెంచని కారణంగా రద్దయిన విఆర్వో విధులు తామే నిర్వహిస్తున్నామనీ, దీంతో పని భారం ఎక్కువై అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. తమ సమ్మె పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరిని ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చి ఆదుకోవాలని వీఆర్ఏలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ కావేమో అనే ఆందోళనతో వీఆర్ఏలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వీఆర్ఏలకు పెరిగిన ధరలతో సమానంగా వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# వెయ్యి బస్సుల కొనుగోలుపై సిబిఐ విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఎక్సైజ్‌పాలసీలోని లోపాలు అవినీతిజరిగిందని దర్యాప్తు ప్రారంభించిన సిబిఐకి మరో కేసును లెఫ్టినెంట్ గవర్నర్ అప్పగించారు. కొత్తగా వెయ్యి బస్సులకొనుగోలులో అవకతవకలు, అవినీతిజరిగిందన్న అభియోగాలను పరిశీలించి దర్యాప్తుచేసి నివేదిక ఇవ్వాలని లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా సిబిఐకి లేఖరాయడంతో ఇపుడు ఆప్‌ప్రభుత్వంమరో కేసును ఎదుర్కొంటున్నది. ఢిల్లీ రవాణాశాఖ వెయ్యికిపైగా లోఫ్లోర్ బస్సులు కొనుగోలు చేసింది. ఈ దర్యాప్తులు కేవలం రాజకీయంగా ప్రేరేపితం అయినవేనని లెఫ్టినెంట్ గవర్నర్ ముందు తనపై వచ్చిన అవినీతి పక్షపాత ఫిర్యాదులను ప్రక్షాళన చేసుకోవాలంటూ ఆమ్ ఆద్మీపార్టీ ఎదురుదాడికి దిగింది. అయితే సక్సేనా మాత్రం వెయ్యిబస్సుల కొనుగోలుపై దర్యాప్తుచేయాలని సిబిఐకి సిఫారసుచేసారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ సిఫారసుతో ఈకేసును సిబిఐకి అప్పగిస్తున్నట్లు తేలింది. ఈ ఏడాదిజూన్‌లోనే లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదులువెళ్లాయి. ఢిల్లీ రవాణా మంత్రిని కొనుగోలు కమిటీకి ఛైర్మన్‌గా నియమించడంలోనే అవకతవకలు జరిగాయని, బస్సుల టెండర్లు, కొనుగోలుకు సంబంధించిన కమిటీలో రవాణామంత్రిని నియమించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఢిల్లీలో ఇంటిగ్రేటెడ్ మల్టీమోడల్ ట్రాన్సిట్ సిస్టమ్(డిఐఎంటిఎస్)ను అమలుచేయడంద్వారా బస్సుల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చినట్లు తేలింది. లెఫ్టినెంట్ గవర్నర్ తనవద్దకు వచ్చిన ఈ ఫిర్యాదును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జులైలోనే పంపించారు. ఆ తర్వాత సిఎస్‌నుంచి ఆగస్టులో నివేదికవ వెళ్లింది. తన నివేదికలో ప్రధాన కార్యదర్శి కొన్ని లోపాలను గుర్తించారు. టెండర్‌ప్రక్రియలోనే లోపాలున్నాయని వెల్లడించారు. సివిసి నిబంధనలు, మార్గదర్శకాలను ఉల్లంఘించారని, సహజసిద్ధమైన ఆర్థికనిబంధనలు కూడా పాటించలేదని తెలిపారు. డిఐఎంటిఎస్ ఇందుకోసం ఒక కన్సల్టెంట్‌ను నియమించిందని, మొత్తం టెండరుప్రక్రియలో లోపాలన్నింటినీ దాచిపెట్టారని సిఎస్ తన నివేదికలో వివరించారు. ఈ నివేదిక ఆధారంగా లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐకి బదిలీచేసి దర్యాప్తుచేయాలనికోరారు. ఇప్పటికే సిబిఐ ఈప్రక్రియపై ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసింది. అంతేకాకుండా ఎల్జీ సక్సేనా ఇప్పటికే దర్యాప్తుచేస్తున్న కేసుకు జతచేసి ఈకేసును కూడా దర్యాప్తుచేయాలనికోరారు.

**ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐకి పంపించిన సిఎస్ నివేదిక**

టెండర్లు రద్దుచేసామని, బస్సులను ఎప్పుడూ కొనుగోలుచేయలేదని ఆప్ వివరించింది. ఢిల్లీకి మరింత విద్యావంతుడైన లెఫ్టినెంట్ గవర్నర్ అవసరం అవుతుందన్నారు. అసలు దేనిపై సంతకంచేస్తున్నారో కూడా లెఫ్టినెంట్‌గవర్నర్‌కు తెలియడంలేదని, ప్రస్తుత ఎల్జీపై తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఆప్ వెల్లడించింది. వీటినుంచి పక్కదారిపట్టించేందుకు ఇలాంటి విచారణలకు ఆదేశాలుజారీచేస్తున్నట్లు ఆప్ ప్రత్యారోపణలుచేసింది. ముగ్గురుమంత్రులపై చేసిన ఆరోపణల తర్వాత ఇపుడు నాలుగోమంత్రిపై ఫిర్యాదులుచేస్తున్నారని ఢిల్లీ ఆప్‌ప్రభుత్వనేతలు ఆరోపించారు.

# ముంచెత్తిన వానలు

≫ పరిమితమయ్యారు. ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. భారీ వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తుండడంతో జనజీవనం స్థంబించిపోయింది. వేములవాడ మండలం పాజుల్‌నగర్ వద్ద బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న వరదలో కారు కొట్టుకుపోయింది. వరద ఉధృతికి కారులో ప్రయాణిస్తున్న వారు గల్లంతయ్యారు. కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ రిజ్వాన్, నరేష్ అనే వ్యక్తులు ఈ ఘటన నుంచి సురక్షితంగా భయటపడగా గంగ, కిట్టు అనే చిన్నారి మృత్యువాత పడ్డారు. వరద నీటిలో చిక్కుకున్న కారును జెసిబి సాయంతో భయటకు తీయగా ఇద్దరు మృతదేహాలు అమ్మమ్మ, మనవడి మృతదేహాలు భయడపడ్డాయి. జగిత్యాల జిల్లాకు చెందిన గంగ, కిట్టులు ఆదివారం వేకువజామున కారులో హైదరాబద్‌కు భయలుదేరారు. వేములవాడ మండలం పాజుల్‌నగర్ బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరదలో కారు కొట్టుకుపోయింది. అమ్మమ్మ, మనవడు ఇద్దరు చనిపోవడం స్థానికులను కలచివేయగా జగిత్యాలలో విషాదం నింపింది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇండ్ల నుంచి ప్రజలు భయటకు రావద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజలను కోరారు.

# ఆసియాకప్ విజేత శ్రీలంక

## 23 పరుగుల తేడాతో పాక్‌జట్టు ఓటమి



**దుబాయి:** ప్రతిష్టాత్మకంగాజరిగిన శ్రీలంక పాకిస్థాన్ జట్లమధ్య జరిగిన ఫైనల్‌పోరులో చివరకు శ్రీలంక గెలిచింది. శ్రీలంక జట్టుకు మంచి అనుభవం కలిగిన జట్టుగా పేరుతెచ్చుకున్న పాకిస్థాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన శ్రీలంకనిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 170 పరుగులుచేసి పాక్‌జట్టుకు 171 పరుగుల లక్ష్యం విధించింది. అటు బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోను కూడా శ్రీలంకను ఎంతమాత్రం కట్టడిచేయలేక పోయింది. పైగా శ్రీలంక అటు బౌలింగ్‌లోను, ఇటు బ్యాటింగ్‌లోను కూడా మంచి ప్రతిభనుచూపించి పాక్ బ్యాటర్లను కట్టడిచేయడంలో మంచి ఫలితం సాధించింది. చివరకు 23 పరుగుల తేడాతో శ్రీలంక గెలిచి ఆరోసారి ఆసియాకప్‌ను చేజిక్కించుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో చివరకు ఆసియాకప్‌ను గెలచుకుంది. 1984నుంచి ఆసియా కప్ జరుగుతుంటే చివరిగా 2014లో శ్రీలంక టైటిల్ గెలిచింది.

శ్రీలంక టీమ్‌లో భానుక రాజపక్సే 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఆరుఫోర్లు, మూడు సిక్స్‌లతో అర్ధసెంచరీచేసి ఆరు వికెట్ల నష్టానికి 170 పరుగులుచేసింది. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారిస్ రవూఫ్ మూడు వికెట్లు తీయగా నసీమ్‌షా, షదాబ్‌ఖాన్ ఇఫ్తికర్ అహ్మద్‌లు తలోవికెట్‌తీసారు. టాస్‌గెలిచిన పాకిస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు నిశాంక, కుశాల్‌మెండిస్‌లు ప్రారంభించారు. తర్వాత వచ్చిన దనుష్కగుణతిలక, కెప్టెన్ దసున్ షనక కేవలం ఒకటి రెండుపరుగులతోనే వెనక్కివెళ్లారు. పాక్ బౌలర్లు వీరిని ఒక ఆటాడుకున్నారనే చెప్పాలి. ఈదశలోక్రీజులోనిలిచిన రాజపక్సె ధనంజయ డిసిల్వా(28), వనిందు హసరంగ(36)తో కలిసి శ్రీలంకకు మంచి స్కోరును అందించారు. భానుకరాజపక్సె చివరిలో ఇచ్చిన రెండు సులువైన క్యాచ్‌ల్ని పాక్ జట్టులో షాదాబ్‌ఖాన్ జారవిడిచాడు. దీనితో చివరి ఓవర్‌లో ఒక ఫోర్, సిక్స్ బాదిన రాజపక్సె 15 పరుగులు రాబట్టాడు. హసరంగాతోకలిసి 36 బంతుల్లోనే 58 పరుగులు భాగస్వామ్యం తెచ్చిన రాజపక్సె చివరిలో కరుణరత్నెతో కలిసి 31 బంతుల్లోనే 51పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఛేదనకు దిగిన పాకిస్థాన్ జట్టులో మహ్మద్‌రిజ్వాన్ 49 బంతుల్లో 55పరుగులుచేసాడు. నాలుగు ఫోర్లు, ఒకసిక్స్‌తోసహా మంచి స్కోరుచేసాడు.

ఇఫ్తికర్ అహ్మద్ 32 పరుగులుచేసి పాక్‌టీమ్‌లో వీరుమాత్రమే చెప్పుకోదగిన స్కోరుచేసారు. కెప్టెన్ బాబర్ ఆజమ్ ఐదు పరుగులతో పేలవఫామ్‌ని కొనసాగించగా ఫకార్‌జమాన్, మహ్మద్‌నవాజ్(6), ఖుష్‌దిల్‌షా(2), షాదాబ్‌ఖాన్ ఎనిమిదిపరుగులతో తేలిపోయారు. ఇక ఫకార్‌జమాన్, ఆసిఫ్‌ఆలీ అయితే పరుగులులేకుండానే పెవిలియన్‌కు చేరారు. 17వ ఓవర్‌లోనే పాకిస్థాన్ ఓటమి ఖరారయయింది. చివరిలో హ్యారిస్ రవూఫ్ 13, నసీమ్‌షా నాలుగు పరుగులుచేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. లంకబౌలర్లలో మదుషాన్ నాలుగు వికెట్లు తీయగా వనిందు హసరంగ మూడు, కరుణరత్నె రెండు, థీక్షణ ఒక వికెట్ తీసారు. పాకిస్థాన్ ఆఖరి ఓవర్‌లో చివరి బంతికి ఆలౌట్ అయింది. ఆసియాకప్ టైటిల్ విజేతగా భారత్ ఏడుసార్లు గెలిస్తే శ్రీలంక ఆరుసార్లుగెలిచింది. రెండు సార్లు పాకిస్థాన్ కప్పును గెలిచింది.



## షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 15,16 తేదీల్లో ఉజ్బెకిస్తాన్‌లోజరిగే షాంఘై సహకారసంస్థ సమావేశాల్లో పాల్గొనేందుకువెళుతున్నారు. గడచిన రెండుదశాబ్దాల్లో ఎస్‌సిఒ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, నిర్ణయాలు అమలు ప్రగతిని పరిశీలించినతర్వాతఅంతర్జాతీ యంగా అందుకునే పరస్పరసహకారంపై కూడా చర్చలు జరుపుతారని తేలింది. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్ ఆహ్వానంమేరకు ఉజ్బెకిస్తాన్ రాజధాని సామర్ కండ్‌లోజరిగే ఎస్‌సిఒ సమావేశాలకు హాజరవు తున్నట్లు భారత విదేశాంగశాఖప్రకటించింది. సదస్సులో ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాధా న్యతకలిగిన అంశాలన్నింటిపైనా చర్చలు జరు పుతారు. ఈసదస్సుతోపాటే ప్రధానిమోడీ ద్వైపాక్షిక సమావేశాలుకూడా నిర్వహిస్తారని తేలింది.

## పాక్‌కు అమెరికా సాయంపై భారత్ నిరసన

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** పాకిస్థాన్‌కు సైనిక సాయం అందించాలన్న అమెరికా నిర్ణయంపై భారత్ తీవ్రనిరసన వ్యక్తంచేసింది. ఈమేరకు ఆదేశ విదేశాంగశాఖప్రతినిధుల్లో ఒకరైన డొనాల్డ్ ల్యూకు తమ అభ్యంతరాలను తెలియజేసింది. ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్తాన్‌కు సైనికసాయం చేయడంపై ఆందోళన వ్యక్తంచేసింది. ల్యూసహా మరికొందరు ఉన్నతాధికారులతో భారత్ అమెరికా మధ్యఈనెల 7,8తేదీల్లో టూప్లస్‌టూ ఉన్నతస్థాయి సమావేశంజరిగింది. ఆ మరుసటి రోజే పాక్‌కు అగ్రరాజ్యం సాయం అందించాలని నిర్ణయించడం గమనార్హం. ఉగ్రవాదంపై ప్రస్తుత భావిపోరులో అమెరికా, నాటోదళాలతో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్‌కు ఈ సాయం ఉపకరిస్తుందని తెలిపింది.

### జమ్ముకాశ్మీర్‌ప్రత్యేక హోదా

# పునరుద్ధరణ అసాధ్యం

**భారీ ర్యాలీలో సీనియర్‌నేత గులాంనబీ ఆజాద్**



**శ్రీనగర్, సెప్టెంబరు 11:** కాంగ్రెస్ మాజీ సీనియర్ నాయకుడు జమ్ముకాశ్మీర్‌మాజీ ముఖ్యమంత్రి గులామ్‌నబీ ఆజాద్ మాట్లాడుతూ కాశ్మీర్‌కు కోల్పోయిన ప్రత్యేక హోదా మళ్లీ రావడం కష్టమేనని పేర్కొన్నారు. 370వ అధికరణంప్రకారం జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని మంజూరుచేసారని, మూడేళ్లక్రితమే బిజెపి ఈ అధికరణాన్ని రద్దుచేసిందని, మళ్లీ పునరుద్ధరించడం కష్టమేనని ఆజాద్ వెల్లడించారు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లాలో ఆజాద్ ఒకరాలీలో మాట్లాడుతూప్రాంతీయ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, 370వ అధికరణం పునరుద్ధరింపచేస్తామని భీరాలు పోతున్నాయని వాస్తవానికి అది సాధ్యం కాదని తెగేసి చెప్పారు. గులామ్‌నబీ ఆజాద్‌గా తాను ఎవ్వరినీ తప్పుదోవ పట్టించబోనని, ఓట్లకోసం ప్రజలనను మభ్యపెట్టలేనని, మోసంచేయలేనని అన్నారు. అమలుకాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను మోసం చేయడం తనకు రాదని, 370వ అధికరణం పునరుద్ధరణ అనేది సాధ్యం కానిపని అని ఆయన అన్నారు. అదిజరగాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుందని ఆజాద్ తన ఉద్వేగభరిత ప్రసంగంలో చెప్పారు. ప్రతి ఎన్నికలోను కాంగ్రెస్‌పార్టీ మరింత దిగజారుతోందని, 370వ అధికరణం పునరుద్ధరించేందుకు అవసరమైన మెజార్టీసాధించేందుకు భారత్‌లో ఏ ఒక్కపార్టీకి సాధ్యం కాదని, ఎందుకంటే పార్లమెంటులో మెజార్టీలేదన్నారు. జమ్ములో తాను సొంతపార్టీని ప్రారంబిస్తున్నానని, వచ్చే పదిరోజుల్లో తాను ప్రారంభించే పార్టీతోనే అబద్ధాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభిస్తామన్నారు. ప్రజలను మోసం చేసే రాజకీయాల కారణంగానే కాశ్మీర్‌లో లక్షమంది చనిపోయారని, ఐదులక్షలమంది చిన్నారులు అనాథలుగా మారిపోయారని భారీ విధ్వంసం చోటుచేసుకుందని ఆజాద్ పేర్కొన్నారు. జమ్ములోని కొన్ని పార్టీలు ప్రజలను రెచ్చగొడుతున్నాయని, ఫలితంగా వారుచనిపోతున్నారని, ఆజాద్ బతికున్నంతకాలం ఆపనులకు పూనుకోబోనని గులాం నబీ స్పష్టంచేసారు. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్రహోదా తీసుకురావడంతోపాటు, నిరుద్యోగులకు ఉపాధి, జమ్ముకాశ్మీర్ నివాసితులకే ఇక్కడి భూమినీరు అవిసాధించేంతవరకూ పోరాటం చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రహోదా వచ్చినవెంటనే ప్రభుత్వం ఉపాధి, భూములకోసం చట్టాలు రూపొందిస్తుందని, ఈ రెండుఅంశాలు పార్లమెంటు ఆమోదం అవసరం లేదని అన్నారు. ప్రస్తుత కేంద్రపాలితప్రాంతంలో మానవహక్కుల పరిరక్షణ, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. తన హయాంలో బోగస్ ఎన్‌కౌంటర్లను ఏవిధంగా కట్టడిచేసిందీ, నిందితులయిన పోలీస్ అధికారులను ఎలా శిక్షించిందీకూడా తన ర్యాలీలో వివరించారు.

## ఎడిన్‌బరోకు తరలిన ఎలిజబెత్‌రాణి పార్ధీవదేహం

**లండన్, సెప్టెంబరు 11:** బ్రిటన్‌రాణి ఎలిజబెత్2 పార్థీవదేహాన్ని స్కాటిష్‌హైలాండ్స్‌లోని ఆమె నివాసం నుంచి ఎడిన్‌బరోకు తరలించారు. ఆరుగంటలపాటు ప్రయాణించిన ఈ పార్థీవదేహం ఉంచిన శవపేటికను ప్రత్యేక వాహనంలో ఉంచి ఎడిన్‌బరోకు తరలించారు. రోడ్లకిరువైపులా జనంగుంపులుగుంపులుగాచేరి చివరిసారి గౌరవ వందనంచేసారు. ఈనెల 19వ తేదీ ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. బల్మోరల్‌కోటలోని బాల్‌రూమ్‌లో ఉన్న ఎలిజబెత్‌రాణి పార్థీవదేహాన్ని స్కాట్‌లాండ్ రాయల్‌ప్రమాణాలను అనుసరించి అలంకరించారు. అంతేకాకుండాపుష్పగుచ్ఛాలను శవపేటికపై ఉంచి ఆరుగురుని అక్కడ భద్రతకోసం ఉంచారు. ఆ తర్వాత బల్మోరల్ క్యాజిల్‌నుంచి స్కాటిష్ రాజధానికి తరలింది. అనంతరం ఎడిన్‌బరోకు ఆరుగంటలపాటుప్రయాణించి చేరుకుంది. లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబ్బే వద్దనే ఆమె భర్త ఫిలిప్ సమాధి పక్కనే ఆమె అంత్యక్రియలునిర్వహిస్తారు. 19వ తేదీ బ్రిటన్‌లో ప్రభుత్వశెలవుదినంగా ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కూడా ఆమె అంత్యక్రియలకు హాజరుకానున్నట్లు ప్రకటించారు. అయితే ప్రపంచదేశాలనుంచి విశిష్టప్రముఖులుహాజరవుతున్నా వారిపేర్లనుమాత్రం గోప్యంగానే ఉంచారు. అంత్యక్రియలకు ముందు ఆమె పార్థీవదేహాన్ని లండన్‌లో కొంతప్రదర్శనగా నిర్వహిస్తారు. బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి వెస్ట్‌మినిస్టర్‌హాల్‌వరకూ వెళుతుంది. అక్కడ నాలుగురోజులపాటు ప్రభుత్వ లాంఛనాలతో భద్రపరుస్తారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.